WWW.KALAMNIGHA.COM
కలం నిఘా
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ మంగళవారం 18 ఫిబ్రవరి 2025
సంపుటి: 14, సంచిక: 318 పేజీలు 9, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

ఛత్తీస్‌గఢ్‌లో బంద్ ప్రకటించిన

## మావోయిస్టులు

ఆంధ్ర పోలీసులు అలర్ట్



2

మేడ్చల్‌లో

## వరుస హత్యలు

వరుస హత్యలతో బెంబేలెత్తుతున్న మేడ్చల్ ప్రజలు



2

కేసీఆర్ ప్రజా సేవలో

## నిమగ్నం కావాలి

కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఆకాంక్షించిన సీఎం రేవంత్ రెడ్డి



2

ఇసుక అక్రమ రవాణాపై

## కఠిన చర్యలు

అక్రమార్కులపై చర్యలకు ఆదేశం

ఇసుక అక్రమాలపై సీఎం రేవంత్ సమీక్ష



## వేసవిలో తాగు, సాగు నీటి సమస్య రావద్దు

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలి

అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్ ఫిబ్రవరి 17(నిఘా న్యూస్): రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్యరాకుండా చూడాలని సాగు,తాగునీటిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీచేశారు. ఎండాకాలంలో ఎక్కడా తాగు,సాగునీటి సమస్య రావొద్దని ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకెళ్లాలని ఆదేశించారు. ఎండలు పెరిగే కొద్దీ గడ్డు పరిస్థితులు తలెత్తుతాయి. రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ..మిగతా 2లో

# దేవాలయాల నిర్వహణలో...

# స్మార్ట్ పాలన

మూడు రోజుల జ్ఞాన పంచనలో చర్చలు, ప్రదర్శనలు, మాస్టర్‌క్లాసులు- టెంపుల్ టాక్స్

- 58 దేశాల నుంచి హిందూ, సిక్కు, బౌద్ధ, జైన మతాల ప్రతినిధుల హాజరు
- తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో
- ఈ కన్వెన్షన్‌ను అభినందిస్తూ ప్రధాని లేఖ
- చంద్రబాబు సహా మహారాష్ట్ర, గోవా సీఎంల హాజరు
- టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో అంత్యోదయ ప్రతిష్టాన్ సహకారంతో నిర్వహణ



తిరుపతి ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్): ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. మూడు రాష్ట్రాల సీఎంలు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్, తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి ..మిగతా 2లో



రేషన్ కార్డుల పంపిణీ

## చేపట్టండి

కాగా రేషన్ కార్డుల డిజైన్లను పరిశీలించిన సీఎం

ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో సత్వర చర్యలు

అధికారులతో సమీక్షించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 17(నిఘా న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోలేని జిల్లాలో వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో పౌరసరఫరాల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ, కొత్త కార్డుల జారీపై అధికారులతో చర్చించారు. అలాగే ప్రభుత్వం జారీ చేయనున్న కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే, వచ్చే ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకసారి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీమళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని, ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జనవరి 26న కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను తెలంగాణ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ..మిగతా 2లో



కుంభమేళాలో

మంత్రి లోకేశ్ దంపతుల

## పుణ్య స్నానాలు

తర్పణాలు వదిలి, వస్త్రాలు దానం చేసిన లోకేశ్

ప్రయాగరాజ్ ఫిబ్రవరి 17(నిఘా న్యూస్): కుంభమేళాలో మంత్రి లోకేశ్ దంపతుల పుణ్యస్నానాలు చేశారు. తర్పణాలు వదిలి, వస్త్రాలు దానం చేసారు. కుంభమేళా ముగింపు దశకు వస్తున్న క్రమంలో వీరు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుని వేకువ జాము నే స్నానాలు ఆచరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో కోట్లాది మంది భక్తులు పాల్గొ న్నారు. త్రివేణి సంగమంలో కోట్లాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ప్రధాని మోదీ నుంచి వీఐపీలు, ప్రముఖు లు, సామాన్య ప్రజలు ఇలా ఎంతో మంది పుణ్యస్నానాలు చేశారు. తాజాగా ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు కూడా మహాకుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. ఆపై పితృ దేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ..మిగతా 2లో

ఏపీలో పెరుగుతున్న

## జీబీఎస్ కేసులు

వివిధ జిల్లాల్లో ఇద్దరు మృతి చెందగా, 59 కేసులు నమోదు

సకాలంలో వైద్యులను సంప్రదిస్తే ప్రాణాపాయం ఉండదు

ప్రమాదం లేదంటున్న మంత్రులు




అమరావతి ఫిబ్రవరి 17(నిఘా న్యూస్): ఏపీలో గులియన్-బారీ సింగ్రోమ్ జీబీఎస్ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా ఇప్పటికే 59 కేసులు నమోదు అయ్యాయి. ఇంకా కొన్ని చోట్ల కేసులు పెరుగుతున్నాయి. ఆరు జిల్లాల్లో జీబీఎస్ కేసులు నమోదయినట్టు అధికారులు గుర్తించారు. జిబిఎస్ కేసులతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆస్పత్రుల్లో మందులను అందుబాటులో ఉంచింది. ఎలాంటి ప్రమాదం లేదని ..మిగతా 2లో



పెద్దగట్టుకు చేరుకున్న

## దేవర పెట్టె

2

ప్రారంభమైన పెద్దగట్టు జాతర

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు

ఈనెల 20 వరకు ట్రాఫిక్ మళ్లింపు : డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

ఢిల్లీ ముఖ్యమంత్రి

## ఎంపిక వాయిదా

ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి తేదీ ఖరారు



2

## శ్రీశైలంలో 19 నుంచి బ్రహ్మోత్సవాలు

సీఎం చంద్రబాబును ఆహ్వానించిన ఆలయ అధికారులు



2



# వేసవిలో తాగు, సాగు నీటి సమస్య రావద్దు

మొదటి పేజీ తరువాయి...

ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయికెళ్లి పరిస్థితులను అంచనా వేయాలని చెప్పారు. పంటలు ఎండిపోకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం రేవంత్. కొత్త రేషన్ కార్డులు జారీ, తాగు, సాగునీరు, ఇసుక అక్రమ రవాణాపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ప్రాజెక్టుల్లో నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు రేవంత్. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా చూడాలి. దీని టెలిమెట్రీ విధానం అమలు చేయాలని ఆదేశించారు. టెలిమెట్రీ విధానానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లలో వెంటనే తనిఖీలు చేపట్టాలని సీఎం రేవంత్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు చెప్పారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మేడ్చల్‌లో వరుస హత్యలు

**వరుస హత్యలతో బెంబేలెత్తుతున్న మేడ్చల్ ప్రజలు**

**మేడ్చల్ ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలో ఆదివారం జరిగిన హత్య సంఘటన మరువకముందే మరో దారుణం చోటుచేసుకుంది. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో అద్దె ఇంట్లో తన తల్లితో కలిసి నివాసం ఉంటున్న వెంకటరమణ (30) అనే వ్యక్తిని తన మామ కుమారుడైన విష్ణు(16) వాళ్ళ ఇంట్లోనే ఉంటూ ఆదివారం రాత్రి వెంకటరమణ, విష్ణుకు గొడవ జరగగా మెడపై పదునైన ఆయుధంతో కొట్టి అతి దారుణంగా హత్య చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న మేడ్చల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి క్లూస్ టీం ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.

# కేసీఆర్ ప్రజా సేవలో నిమగ్నం కావాలి

**హైదరాబాద్ ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70 ఏళ్లు పూర్తి చేసుకొని నేడు 71 వసంతంలోకి అడుగుట్టారు. కేసీఆర్ పుట్టినరోజు సదర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా, ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు కూడా పెద్ద ఎత్తున కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్నారు. అయితే కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్‌లో బర్త్‌డే విషెస్ చెబుతూ పోస్ట్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి, సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆకాంక్షించారు. రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూ ప్రజాసేవలో నిమగ్నం కావాలని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## మీ వారసత్వానికి అర్హులుగా ఉండటానికి ప్రతీక్షణం కృషి చేస్తా

**కేటీఆర్ ఎమోషనల్ ట్వీట్**



**హైదరాబాద్ ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'ప్రతి తండ్రీ తమ పిల్లల హీరో అని అంటారు. నా తండ్రి నా ఒక్కడికే కాదు.. తెలంగాణ హీరో కావడం నా అదృష్టం. కల కనడం.. దాని కోసం హద్దులేని నిబద్ధతతో బయలుదేరారు. విమర్శకులను ఎదుర్కోవడం, అది ఎలా నెరవేరుతుందో వారికి గర్వంగా చూపించారు. తెలంగాణ అనే కలను ప్రేమించారు. వ్యక్తిగత జీవితం గురించి ఆలోచించకుండా తెలంగాణ సాధించారు. మీరు గర్వంగా మీ కొడుకని పిలుచుకునే వ్యక్తి కావడమే నా లక్ష్యం. మీ వారసత్వానికి అర్హులుగా ఉండటానికి ప్రతీక్షణం కృషి చేస్తా' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో ఎమోషనల్ పోస్ట్ ట్వీట్ చేశారు.

# ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**హైదరాబాద్ ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝూళిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరించారు. అక్రమ దందాకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశంచారు. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ సమస్యపై సమగ్రంగా చర్చించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణచివేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు తగినంత ఇసుక కావాంటే ముందుగా అక్రమార్కులపై కొరడా రళిపించాలని సీఎం సూచించారు. ఇదిలా ఉండిగా ఇందిరమ్మ పథకం కింద లబ్దిదారులకు రూ. 5 లక్షలు అందించనున్నారు. వాళ్ల ఖర్చును తగ్గించేందుకు ఇసుకను ఉచితంగా అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అక్రమ రవాణా అడ్డుకట్ట తప్పనిసరి అని సీఎం పేర్కొన్నారు. అందుకే, అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతోపాటు, ప్రభుత్వ పథకాలకు అవసరమైన ఇసుక సరఫరా నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# దేవాలయాల నిర్వహణలో స్మార్ట్ పాలన




మొదటి పేజీ తరువాయి...

అనగాని సత్యప్రసాద్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుతో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కన్వెన్షన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ హార్దిక అభినందనలు తెలుపుతూ రాసిన లేఖను నిర్వాహకులు చదివి వినిపించారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్ పాల్గొన్నారు. ఈ ఎక్స్‌పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్‌షాపులు జరగనున్నాయి. టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో అంత్యోదయ ప్రతిష్టాన్ సహకారంతో తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ దేవాలయాల సమావేశ ఎక్స్‌పో కొనసాగనుంది. దేవాలయాల నిర్వహణలో ఉత్తమ పద్ధతులను తెలియజేసే ఈ ప్రత్యేక జ్ఞాన పంచన కార్యక్రమంలో నిపుణుల నేతృత్వంలో చర్చలు, ప్రదర్శనలు, వర్క్‌షాపులు, మాస్టర్‌క్లాసులు- టెంపుల్ టాక్స్ జరుగనున్నాయి. 58 దేశాల నుంచి హిందూ, సిక్కు, బౌద్ధ, జైన మతాల భక్తి సంస్థల ప్రతినిధులు పలువురు పాల్గొంటారు. ఎ÷్నఅచీ ద్వారా 58 దేశాల్లో 1,581 దేవాలయాలను ఒకే వేదికపై అనుసంధానించడం ఈ కార్యక్రమం ద్వారా చేపట్టనున్నారు. ఈ కన్వెన్షన్‌లో పునరుత్పాదక ఇంధనం, దేవాలయ పాలన, దేవాలయ ఆర్థిక వ్యవస్థ, స్మార్ట్ టెంపుల్ పరిష్కారాలు వంటి అంశాలపై సెమినార్లు నిర్వహిస్తారు.

# పెద్దగట్టుకు చేరుకున్న దేవర పెట్టె

**ప్రారంభమైన పెద్దగట్టు జాతర**

**మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు**


**ఈనెల 20 వరకు ట్రాఫిక్ మళ్లింపు : డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి**



**సూర్యాపేట ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. 'ఓ లింగ ఓ లింగా' నామస్మరణతో పెద్దగట్టు మారుమ్రోగుతోంది. గుట్ట చుట్టూ వాహనాలు చేరి.. జాతర భక్త జనసంద్రంగా మారింది. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవులు ప్రకటించారు. గా తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. జాతరలో కీలకమైన దేవరపెట్టె (అందెనపు చౌడమ్మ, లింగమంతుల స్వామి ఉత్సవ మూర్తులు)కు ఆనవాయితీ ప్రకారం కేసారం గ్రామంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరపెట్టెను ఊరేగింపుగా ఆదివారం అర్ధరాత్రికి దురాజ్‌పల్లిలోని పెద్దగట్టుకు చేర్చారు. దీంతో జాతర ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. కేసారంలోని మెంతబోయిన వంశస్తులకు చెందిన దేవరగుడిలో దేవరపెట్టెకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్నా, గొర్ల, కులస్తులతోపాటు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేషరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఇక, పెద్దగట్టు జాతర నేపథ్యంలో హైదరాబాద్- విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నామని కోదాడ డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లించి, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు పంపుతారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా అదే మార్గంలో కోదాడ వద్ద జాతీయ రహదారితో కలవనున్నాయి. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపు ఉంటుంది.

# ఉత్తరాదిలో వరుస భూకంపాలు

**అప్రమత్తంగా ఉండాలన్న ప్రధాని మోదీ**




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** ఉత్తరభారత దేశాన్ని వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. సోమవారం తెల్లవారుజామున ఢిల్లీతో పాటు రాజధాని ప్రాంతంలో భూమి కంపించింది. గంటల వ్యవధిలోనే బీహార్‌లో ప్రకంపణలు చోటుచేసుకున్నారు. ఉదయం 8.02 గంటలకు బీహార్‌లోని శివాన్ ప్రాంతంలో భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.0గా నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి పరుగులు తీశారు. అంతకుముందు ఢిల్లీతోపాటు నోయిడా, గురుగ్రామ్‌లో భూకంపం వచ్చింది. ఉదయం 5. 36 గంటలకు ప్రకంపణలు వచ్చాయి. దీని తీవ్రత 4.0గా నమోదయింది. 5 నుంచి 8 సెకన్లపాటు భూమి కంపించిందని స్థానికులు వెల్లడించారు. తాము భయాందోళనలకు గురయ్యామని, ఇండ్ల నుంటి రోడ్లపైకి వచ్చేశామని తెలిపారు. కాగా, మరోసారి భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ సూచించారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి భయాందోళనకు గురవకుండా ప్రశాంతంగా ఉండాలని చెప్పారు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నాంఃని వెల్లడించారు.

# ఢిల్లీ ముఖ్యమంత్రి ఎంపిక వాయిదా

**ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి తేదీ ఖరారు**

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశం వాయిదా పడిరది. సోమవారం జరగాల్సిన బీజేఎల్పీ సమావేశాన్ని అధిష్ఠానం ఫిబ్రవరి 19 వతేదీ మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో తదుపరి సీఎం ఎవరన్న విషయం మరింత ఆలస్యం కానుంది. 8ననే ఫలితాలు వచ్చినా సీఎం అభ్యర్థిని ఎంపికచేయడంలో బిజెపి మల్లగుల్లాలు పడుతోంది. సోమవారం ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎవరనే విషయానికి తెరపడుతుందని అంతా భావించారు. కాగా, ఢిల్లీ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన సమావేశం వాయిదా పడిరది. దీంతో నూతన సీఎంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి 19న జరిగే సమావేశంలో బీజేఎల్పీ నేతను ఎన్నుకోనున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. అలాగే కమలం పార్టీ ఎంపీలు సైతం హాజరుకానున్నారు. బీజేఎల్పీ నేత ఎన్నిక తర్వాత ఎమ్మెల్యేలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవనున్నారు. ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్‌లను బీజేపీ అధిష్ఠానం నియమించింది. మరోవైపు ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి తేదీ సైతం ఖరారు చేసింది. కాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో పర్వేష్ వర్మ(న్యూ ఢిల్లీ), రేఖా గుప్తా (షాలిమార్ బాగ్), విజేందర్ గుప్తా (రోహిణి), సతీష్ ఉపాధ్యాయ్ (మాల్వియా నగర్), ఆశిష్ సూద్ (జనక్‌పురి), పవన్ శర్మ (ఉత్తమ్ నగర్), అజయ్ మహావార్ (ఘోండా) ఉన్నారు. ఏడాది ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేసిన సంగతి తెలిసిందే. దాదాపు 27 ఏళ్ల తర్వాత కమలం పార్టీ అక్కడ అధికారంలోకి రానుంది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ కైవలం చేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పలువురు కీలక నేతలు ఓటమి పాలయ్యారు. కాగా, ప్రస్తుతం ఢిల్లీ సీఎం ఎవరనే విషయం ఉత్కంఠ కొనసాగుతోంది.

# ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**హైదరాబాద్ ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝూళిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరించారు. అక్రమదందాకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశంచారు. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ సమస్యపై సమగ్రంగా చర్చించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణచివేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు తగినంత ఇసుక కావాంటే ముందుగా అక్రమార్కులపై కొరడా ర%ఝ%ళిపించాలని సీఎం సూచించారు. ఇదిలా ఉండిగా ఇందిరమ్మ పథకం కింద లబ్దిదారులకు రూ. 5 లక్షలు అందించనున్నారు. వాళ్ల ఖర్చును తగ్గించేందుకు ఇసుకను ఉచితంగా అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అక్రమ రవాణా అడ్డుకట్ట తప్పనిసరి అని సీఎం పేర్కొన్నారు. అందుకే, అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతోపాటు, ప్రభుత్వ పథకాలకు అవసరమైన ఇసుక సరఫరా నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో బంద్ ప్రకటించిన మావోయిస్టులు

**చింతూరు ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** ఛత్తీస్గడ్‌లో మావోయిస్టులు సంపూర్ణ బంద్‌కి పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఆంధ్ర ఏజెన్సీ ప్రాంతంలోని చింతూరు, వీ ఆర్ పురం, కూనవరం, ఎటపాక పోలీస్ స్టేషన్ల సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఈ మేరకు చింతూరు యస్ ఐ రమేష్ స్టేషన్ పరిధిలోని ఉన్న రాజకీయ నాయకులందరిని అప్రమత్తం చేసి నోటీసులు జారీ చేశారు. అంతేగాక విస్తృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు. భద్రాచలం వైపు వెళ్లే బస్సులు వాహనాలన్నిటిని కూనవరం వైపు మళ్ళించారు. బందు సందర్భంగా అల్లిగూడెం వెళ్లే బస్సును రద్దు చేసినట్లు తెలిపారు. కొత్త వ్యక్తులు, అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. బంద్ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సి ఐ తెల్లం దుర్గాప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శ్రీశైలంలో 19 నుంచి బ్రహ్మోత్సవాలు

**అమరావతి ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** శ్రీశైలం శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 19 నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలుమొదలుకానున్నాయి. బ్రహ్మోత్సవాల కోసం దేవాలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానం అందించారు భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, పండితులు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సీఎంను కలిసి పత్రిక అందచేసి ఆహ్వానించారు. శ్రీశైలం మహాక్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుంచి మార్చి 1 వరకు శివరాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయని సీఎంకు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు. శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర రోడ్లు / భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన అర్చకులు, పురోహితులు ఆహ్వానించారు. సోమవారం సచివాలయంలో మంత్రిని శ్రీశైలం ఆలయ ఈవో మర్యాదపూర్వంగా కలిసి, బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ పురోహితులు, వేద పండితులు. వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మహా శివరాత్రిని పురస్కరించుకుని జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ ఈవోను అడిగి తెలుసుకున్న మంత్రి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే భక్తుల సౌకర్యార్థం తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, క్యూలైన్లలో రద్దీ నివారణ వంటి అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై ఆలయ ఈవోకు మంత్రి జనార్ధన్ రెడ్డి పలు సూచనలు చేశారు.

# రేషన్ కార్డుల పంపిణీ చేపట్టండి

మొదటి పేజీ తరువాయి...

కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఆగిపోయింది. కొందరికి రేషన్ కార్డులు జారీ చేసి, మరికొందరికి ఇవ్వక పోవడంతో దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది. దీంతో అప్రమత్తమైన సీఎం రేవంత్. రేషన్ కార్డుల జారీపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎమెల్సీ కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ అమల్లో లేదు. సీఎం ఆదేశాలతో ఈ మూడు జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ కానుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కమిషనర్ శాసనాలు ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ అర్హులందరికీ అందుబాటులోకి రానివ్వాలని, ఈ ప్రక్రియ త్వరగా ప్రారంభించమని ఆయన్ని కోరారు. ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న జిల్లా కేంద్రాలు మినహాయించి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ వంటి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు.

# ఏపీలో పెరుగుతున్న జీబీఎస్ కేసులు

మొదటి పేజీ తరువాయి...

మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ప్రకటించారు. ఇంట్రా వీనస్ ఇమ్యూనో గ్లోబిన్ ఇంజెక్షన్ చేయించుకోవాలని వైద్యారోగ్యశాఖ సూచిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది వేల వ్యాక్సీన్లను అందుబాటులో ఉంచినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది. ఎన్టీఆర్ వైద్య సేవకింద ఉచిత చికిత్సను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. జీబీఎస్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యారోగ్యశాఖ ప్రకటించింది. ఈ ఇంజెక్షన్లను తీసుకోకుండానే 80 శాతం మంది రికవరీ అయ్యారని వెల్లడిరచింది. జీబీఎస్ కేసులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ వ్యాధితో ఏపీలో ఇప్పటివరకూ ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు గుంటూరు జిల్లాను జీబీఎస్ బెంబేలెత్తిస్తోంది. ఈ వ్యాధితో గుంటూరు జీజీహెచ్‌లో కమలమ్మ అనే వృద్ధురాలు ఆదివారం మృతిచెందింది. కాగా, జీజీహెచ్‌లో కొత్తగా మరో 8 కేసులు నమోదు కావడం తీవ్ర కలకలం రేపుతోంది. వీరిలో ఆశీర్వాదం అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాధితుడికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధితుల్లో ఇద్దరు కోలుకుని ఇంటికి వెళ్లిపోగా, మరో నలుగురు సాధారణ వార్డుల్లో చికిత్స పొందుతున్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లి గ్రామానికి చెందిన కమలమ్మ(50) జీబీఎస్ బారిన పడ్డారు. ఈనెల 2న రాత్రి తీవ్ర కండరాల నొప్పితో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు గిద్దలూరు ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఈనెల 3న గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు కమలమ్మకు జీబీఎస్ పాజిటివ్‌గా నిర్ధారించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో వృద్ధురాలు ఆదివారం ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆరేళ్ల బాలుడు సైతం గత వారం ఈ వ్యాధితో మృతిచెందాడు. అయితే వ్యాధి లక్షణాలు ప్రారంభంలో అందరిలో ఒకేలా ఉండడం లేదని వైద్యులు చెబుతున్నారు. ఒక్కొక్కరిలో ఒక్కోలా లక్షణాలు బయట పడుతున్నట్లు వివరిస్తున్నారు. వ్యాధి ముదిరిన తర్వాత ఆస్పత్రికి రావడంతోనే మరణాలు సంభవిస్తున్నట్లు పేర్కొన్నారు. కొందరిలో దగ్గు, జ్వరంతోపాటు కాళ్లు పట్టేయడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. మరికొందరిలో విరేచనాలతో వ్యాధి లక్షణాలు ప్రారంభం అవుతున్నాయని వెల్లడిస్తున్నారు. ఈ వ్యాధి నరాలపై ప్రభావం చూపుతోందని, యాంటీబాడీలతో శరీరాన్ని దెబ్బ తీస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. 10 నుంచి 15 రోజుల వ్యవధిలో మొత్తం నాడీవ్యవస్థ, మెదడుపై ప్రభావం చూపుతోందని అంటున్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. విజయనగరం, విజయవాడ, అనంతపురంలో ఒక్కో కేసు చొప్పున కాకినాడలో 4, గుంటూరు, విశాఖలలో 5 చొప్పున జీబీఎస్ కేసులు నమోదు అయ్యాయి. ఈ నరాల సంబంధిత వ్యాధి కేసులు రాష్ట్రంలో ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. లక్ష మందిలో ఒక్కరికి మాత్రమే సోకే అత్యంత అరుదైన వ్యాధిగా జీబీఎస్ సింట్రోమ్ గుర్తించబడిరది. రోగనిరోధక శక్తిని జీబీఎస్ సింట్రోమ్ నశింపజేస్తుంది. అతిగా ఇన్ఫెక్షన్లు, వాక్సిన్‌లు, సర్జరీలు, ట్రామా, జన్యుపరంగానూ జీబీఎస్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. కండరాల బలహీనత, తిమ్మిరి, నడవలేకపోవటం, మింగలేకపోవటం, శ్వాస ఆడకపోవటం లాంటివి ఈ జీబీఎస్ వ్యాధి లక్షణాలు. ఇంట్రా వీనస్ ఇమ్యూనో గ్లోబిన్ ఇంజెక్షన్ చేయించుకోవాలని వైద్యారోగ్యశాఖ సూచిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల వ్యాక్సీన్లను అందుబాటులో ఉంచినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది.

# కుంభమేళాలో మంత్రి లోకేశ్ దంపతుల పుణ్య స్నానాలు

మొదటి పేజీ తరువాయి...

ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు. ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి వెళ్లారు. కాగా జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఫిబ్రవరి 26న ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే మహాకుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. కోట్లలో భక్తులు త్రివేణీ సంగమంలో స్నాణాలు ఆచరిస్తున్నారు. మహాకుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి గత శుక్రవారం వరకు త్రివేణి సంగమంలో స్నానమాచరించిన భక్తుల వివరాలను యూపీ ప్రభుత్వం ప్రకటించింది. రికార్డు స్థాయిలో ఏకంగా 50 కోట్ల మంది భక్తులు స్నానమాచరించారని ఇది చరిత్రలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక తీర్థయాత్రగా యూపీ సర్కార్ పేర్కొంది.

## రామడుగులో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**రామడుగు, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో సోమవారం ఆయన జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం మొక్కను నాటి కెసిఆర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి రాజేందర్ రెడ్డి, పూడూరి మల్లేశం, వేల్పుల హరికృష్ణ, రేణిగుంట బసంతం, పురాణం రమేష్, రేణిగుంట అశోక్, కళ్లెం తిరుపతి, దాసరి బాబు, విభూది రమేష్, కొలిపాక కమలాకర్, బుధారపు కార్తీక్, బత్తిని గంగయ్య, శ్రీనివాస్, వేల్పుల రవి, సంపత్, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రగతి విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంక్




**రామడుగు, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** శ్రీనివాస రామానుజన్ ఫెడరేషన్ (ఎస్ అర్ ఎఫ్) ఆధ్వర్యంలో గత డిసెంబర్ నెలలో విద్యార్థిని విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టులో రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన శ్రీ ప్రగతి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని అమీరిశెట్టి మనశ్రీ రాష్ట్రస్థాయి ఎనిమిదవ ర్యాంకు సాధించింది. అలాగే పదవ తరగతి విద్యార్థి కూకట్ల ప్రమోద్ కుమార్, 8వ తరగతి విద్యార్థిని అక్కినపల్లి తనుశ్రీ, ఏడవ తరగతి విద్యార్థిని వేముల హాసిని లు జిల్లా స్థాయిలో ర్యాంకులు పొందినట్లు శ్రీ ప్రగతి పాఠశాల యాజమాన్యం అన్నదానం రాధాకృష్ణ తెలిపారు. ఈ ర్యాంకులు పొందిన విద్యార్థులకు హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో బహుమతులను అందజేశారు. వీరిని సోమవారం పాఠశాల యాజమాన్యం అన్నదానం రాధాకృష్ణ, ప్రిన్సిపల్ మునిందర్ రెడ్డి, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు మంద తిరుపతి, సహారా బాను తదితరులు అభినందించారు.

## ఉప్పల్ లో కేసీఆర్ పుట్టినరోజున చీరల పంపిణీ





**ఉప్పల్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రదాత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 వ జన్మదినం సందర్భంగా ఉప్పల్ డివిజన్ లో బిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరిపారు. అనంతరం చీరల పంపిణి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ఆయన చేతుల మీదుగా 200 మహిళలకు మందికి చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగాలక్ష్మారెడ్డిమాట్లాడుతూకేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని, ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసి తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. అలాగే, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి కేసీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు మాట్లాడుతూ ఉద్యమ కాలమైనా, పరిపాలనా ప్రస్థానమైనా. నిత్యం తెలంగాణనే శ్వాసించిన నాయకుడు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ గద్దెనే ఎదిరించి, ఆత్మగౌరవ పతాక ఎగరేసిన నాయకుడు, హక్కులు, వాటాలకు అన్యాయం జరిగితే పోరుగళమై గర్జించే తెలంగాణ బాపు కేసీఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కెసిఆర్ జన్మదినం సందర్భంగా మహా అన్నదానం



**తూప్రాన్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మాజీ ఎంపీటీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ రెండవ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల దశరథ ప్రతాప్ రెడ్డికి బర్త్ డే కేకును తినిపించారు. వీరితోపాటు ముఖ్య నేతలు పాల్గొని బర్త్డే కేకు కట్ చేసి నోరు తీపి చేసుకున్నారు. అనంతరం బర్త్ డే సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి



**సిద్దిపేట, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** ఈనెల 27వ తేదీన జరగనున్న కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఉపాధ్యాయ పట్టభద్రులు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సమర్థవంతంగా నిర్వహించేలా ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులు ఎన్నికల మార్గదర్శకాలను సంపూర్ణంగా తెలుసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఈ ఎన్నికలలో ఓటు వేసేవారు అందరూ చదువుకున్న వారు కాబట్టి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎలా ఓటు వేయాలో వారికి పూర్తి అవగాహన ఉన్నా కూడా ఓటు వేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు జాగ్రత్త పడాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం బయట ఎలా ఓటు వేయాలో చూపే ఫ్లెక్సీ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పిఓ డైరీ మెయింటెన్ చేయడం, రిపోర్ట్స్ అందించడం సమయానికి చేయాలని, పోలింగ్ ఏజెంట్ల విధులు, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సుల సీలింగ్ తదితర అన్ని రకాల విధులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఎలాంటి రిమార్క్ రాకుండా కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల పిఓలు, ఓపివోలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యలో వృత్తి శిక్షణను అంతర్భాగం చేయాలి

### డిజేఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి



**సిద్దిపేట, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** టిడిపి సాధించిన ఘనత ఆ తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిర్వాకం వలన రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక అల్లాడి పోయారని డిజెఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి హనుమంతు అన్నారు. ప్రజల జీవితాలలోను వెలుగులు నిండాలంటే ఉపాధి సహిత అభివృద్ధి విధానాలను ప్రభుత్వాలు అనుసరించాలి పాఠశాల స్థాయి నుంచే విద్య వృతి శిక్షణను అంతర్భాగం చేయాలి. తయారీ, ఆరోగ్య సేవలు, పునరుత్పాదక ఇందన వనరులు, నిర్మాణం, రవాణా, చిల్లర విపని, బీమా, పర్యటకం, ఫోటోగ్రఫీ, బ్యాంకింగ్ రంగాల్లో భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు రానున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాలని నవతారాన్ని ముందుకు నడిపించాలి. వీటిలో యువతను తీర్చిదిద్దుకోవాలి. ఉద్యోగ మార్కెట్లకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించే విద్యను దేశ యువతకు అందించాలి. భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించే కృత్రిమ మేధ రోబోటిక్స్, వర్చువల్ రియాలిటీ, డేటా సైన్స్ వంటి అధునాతన కోర్సులను ప్రవేశపెట్టాలి. డీజే ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి హనుమంతు అన్నారు. నైపుణ్య విద్యకు పాఠశాల స్థాయిలోనే పునాది వేయాలి. ప్రపంచీకరణ యుగములో నైపుణ్య శిక్షణ ఆర్థిక అభివృద్ధికి సోపానం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి యువత వలసలు పోకుండా స్థానికంగానే ఉండి ఆర్థికంగా నిలదొక్కుకునే ఏర్పాటు చేస్తుండడం అభినందనీయం. ఈ క్రమంలో పరిశ్రమల అవసరాలు యువత నైపుణ్యాల నడుమ అంతరాలను గుర్తించేందుకు కూటమి ప్రభుత్వము నైపుణ్య నికి సిద్ధ మవుతుండడం ఆహ్వానించ దగ విషయమని డిజే ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు దిశా నిర్దేశం చేసిన ట్రాఫిక్ ఏసిపి




**సిద్దిపేట, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** ట్రాఫిక్ పోలీసులకు దిశా నిర్దేశం చేసిన ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ విధులు నిర్వహించేటప్పుడు ప్రతి ఒక్కరూ మనల్ని గమనిస్తూ ఉంటారు. నీట్ యూనిఫాంలో క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మోటార్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. రోడ్డుకు అడ్డదిడ్డంగా ప్రజలకు ఇబ్బందికరంగా పార్కు చేసే వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. త్రిబుల్ రైడింగ్, విత్ఔట్ హెల్మెట్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు. ముఖ్యంగా సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ నుండి విక్టరీ టాకీస్ చౌరస్తా వరకు వాహనాలు రోడ్డుపై పార్కు చేయకుండా మొబైల్ వాహనంలో తిరుగుతూ పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా హెచ్చరికలు చేయాలని తెలిపారు. సుభాష్ రోడ్ లో వ్యాపారస్తులు రోడ్లపై వారి సామాన్లు పెట్టవద్దని సూచించారు. ముఖ్యంగా పట్టణ శివారు ప్రాంతంలో రాజీవ్ రహదారి మెదక్ రోడ్, కరీంనగర్, హుస్నాబాద్, ముస్తాబాద్ తదితర రోడ్లలో లారీల డీసీఎంల డ్రైవర్లు పార్కింగ్ లైట్లు వేయకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా రోడ్డు పక్కన వాహనాలు పార్కు చేయడం వల్ల అవి సరిగా కనపడక సాయంత్రం, రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకులు బలి అవుతున్నారు. రోడ్డు పక్కన వాహనాలు పార్కు చేసే సమయంలో తప్పకుండా రోడ్డు క్రిందికి దించి పార్కింగ్ లైట్లు వేయాలని సూచించారు. అది కూడా ఐదు నిమిషాల కంటే ఎక్కువ పార్కు చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సదాశివరావు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ బాపు కెసిఆర్: మాజీ కార్పొరేటర్ గంధం



**రామంతాపూర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** రామాంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు మెయిన్ రోడ్ హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతు బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తోలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేకర్ రావు జన్మదినం పురస్కరించుకోని సోమవారం గోఖలేనగర్ బృందావన గార్డెన్ లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా వృక్షార్చనకు శ్రీకారం చుట్టి మొక్కలు నాటినట్లు తెలిపారు. ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డి, కేసీఆర్ ల జన్మదినం సందర్భంగా అన్ని డివిషన్లలో క్యాలెండర్, డైరీలను ఇవ్వాలని అదేశించారు. ఆదేశానుసారం డైరీలు, క్యాలెండర్ ను మాజీ కార్పొరేటర్ అవిష్కరణ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్నాయకులుపసుల ప్రభాకర్ రెడ్డి రాష్ట్రనాయకులు, రేపాక కుమార స్వామీ, మాజీ డివిజన్ అధ్యక్షులు సంపత్ రావు మీసాల, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి ,సురం శంకర్, చాంద్ పాషా, శంకర్ అన్న, కెన్ చారి,తుట్ నరసింహ,శ్రీకాంత్ గౌడ్, మోహన్ బాబు, మహేందర్, మధు ముత్యాల,ఆలే రమేష్, మనీష్, సాగర్,రాంచంద్ర చారి,గోపి చారి,మద్దురి శ్రీనివాస్,మందపాటి శ్రీనివాస్ రెడ్డి, వనం పల్లి శ్రీనివాస్ రెడ్డి ,రవి,ప్రవీణ్ ,మల్లిఖార్జున్, వెంకటరమణ సంధ్య, లక్ష్మి, కుర్న లక్ష్మి, రేణుక, సబితా, నందు తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట విమానాశ్రయంలో బాబును సన్మానించిన బొజ్జల



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి రేణిగుంట విమానాశ్రయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు నాయుడు ఘన స్వాగతం పలికిన కోలా. కోలా ఆనంద్ ను ఆప్యాయతగా పలకరించిన ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో కలంకారీ పట్టు వస్త్రంతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా ముఖ్యమంత్రి కోలా ఆనంద్ ను ఆప్యాయతగా పలకరించారు. అనంతరం ముఖ్యమంత్రి శ్రీకాళహస్తీశ్వరా స్వామివారి దేవస్థాన శేషవస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. తదుపరి శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్చాలుతో ముఖ్యమంత్రిని సత్కరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తిరుపతి నందు జరుగు అంతర్జాతీయ దేవాలయాల సదస్సు, ప్రదర్శనకు ముఖ్య అతిథిగా పాల్గొనుటలో విమానాశ్రమానికి చేరుకున్నారు. నేడు దేవాలయాల సదస్సుకు నారా చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్ మూడు రోజుల పాటు తిరుపతి వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ దేవాలయాల సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఈ స్వాగత కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, పట్టణ అధ్యక్షులు రాఘవ నాయుడు కుప్పం హరీష్ రెడ్డి, సజ్జల హరీష్ రాయల్, గిరిధర్ సాయి, సూర బిందు కుమార్, సిద్ధూ, వెంగళత్తూరు నాని, పేట సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మల్లాపూర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర తొలి, మాజీ ముఖ్యమంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ పుట్టినరోజు సందర్భంగా మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయం వద్ద పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తల సమక్షంలో కేక్ ను కట్ చేసి అనంతరం డా బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహేశ్వరంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**పహాడీషరీఫ్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం జల్పల్లి ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు పండ్లు స్వీట్లు పంచారు. మొక్కలను నాటారు. ఈ సందర్భంగా షర్ఫుద్దీన్ మాట్లాడుతూ కెసిఆర్ తన ప్రాణాన్ని లెక్కచేయకుండా పోరాడి తెలంగాణను సాధించారన్నారు. అటువంటి కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో జల్పల్లి మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు షర్ఫుద్దీన్ హమేద్, యంజాల జనార్దన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పల్లపు శంకర్, షేక్ అఫ్జల్, నాయకులు యంజాల అర్జున్, ఆరిఫ్ అలీ, కరీం, అజీమ్, ఫైసల్, సలీం,సయ్యద్ హుస్సేన్, మాక్దూమ్ పటేల్, సయిద్ పటేల్,సత్తి రెడ్డి,వినయ్ రెడ్డి, గోపాల్ రెడ్డి నగేష్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**నాచారం, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ పుట్టినరోజు పురస్కరించుకొని నాచారం డివిజన్ మాజీ అధ్యక్షులు ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో నాచారం ప్రధాన రహదారి వద్ద ఏర్పాటుచేసిన కెసిఆర్ పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాధనకై కృషిచేసి మహనీయుడు తెలంగాణ రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేసి పేదలకు గుండెల్లో నిలిచిన నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి రామచందర్, విఠల్ యాదవ్, గౌడెల్లి రామకృష్ణ ,భూపాల్ రెడ్డి, రాజబాబు, సంజన్న ,కట్ట బుచ్చన్న గౌడ్, వీరాంజనేయులు, గణేష్, భాను, అశోక్, ఈశ్వర్, నర్సింగరావు, బాలరాజ్, విష్ణు, కెప్టెన్, కృష్ణ ,కిట్టు శేఖర్ రెడ్డి, రమేష్, బాల్ రెడ్డి, కుమార్ స్వామి, హరీష్, వాసు, నరసింహ, రఫీక్, బొట్టుమల్లి, యూసుఫ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా మృతి చెందిన రూపని వెంకన్న



**ఘట్ కేసర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** అనుమానాస్పదంగా మృతి చెందిన రూపని వెంకన్న. ఘట్కేసర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ సమీపంలో ఒక్క కల్వర్టులో ఒక వ్యక్తి పడి ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా నల్లగొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన రూపాని వెంకన్న (49) అనే వ్యక్తి అని తేలిందని పోలీసులు తెలిపారు. రెండు రోజుల క్రితం పని కోసమని మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలానికి వెళ్లగా అక్కడ పని దొరకకపోవడంతో తిరిగి ఇంటికి ప్రయాణమైన వెంకన్న వస్తూ మార్గం మధ్యంలో ఘట్కేసర్ మండలం కొండాపూర్ గ్రామ సమీపంలో ఒక కల్వర్టు పక్కన బండి ఆపి ఉంది కల్వర్టులో ఈ వ్యక్తి పడి ఉన్నాడు. అతనికి తలకు గాయమై ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు తన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వెంకన్న మరణానికి కారణాలను వెతుకుతున్నట్లు పోలీసులు వివరించారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఘట్ కేసర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** ప్రతాప్ సింగారంలో ఘనంగా సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాప సింగారం గ్రామంలో మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సుధీర్ రెడ్డి రాజకీయపరంగా ఎంతో అవగాహన ఉన్న వ్యక్తి ఘట్కేసర్ మండలంలో మేడ్చల్ జిల్లాలో ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజలను ఒక్కొక్కరిని పేరు పెట్టి పిలిచే విధంగా ఎంతో మేధస్ కలవాడు, ప్రతి ఒక్కరిని గుర్తుపట్టి భుజం తట్టి ఆప్యాయంగా పిలిచే వ్యక్తి అని పార్టీలకతీతంగా ఆయన జన్మదిన వేడుకల్లో యావత్ మేడ్చల్ జిల్లా ప్రజలు పాల్గొని ఆయనకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నన్నాళ్ళు మేడ్చల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని నాయకులు కార్యకర్తలు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మాట్లాడుతూ పొగడ్తల్లో ముంచేశారు. ఆయన ఆయములో ప్రతి గ్రామము, అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీల కతీతంగా పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కుల గణనను సద్వినియోగం చేసుకోండి

### రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్



**అంబర్ పేట, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కులగణన సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ అన్నారు. బాగ్ అంబర్ పేట్ డీడీ కాలనీ, శంకరయ్య కాలనీలలో బీసీ కమిషన్ చైర్మన్ పర్యటించి బిసి కులగణన సర్వే తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ కాలనీ వాసులతో మాట్లాడి కులగణన సర్వేలో పాల్గొనాలని కోరారు. అనంతరం బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ రెండవ విడత బిసి కులగణన నమోదు ప్రక్రియ ఈనెల 26 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఓబీసీ కన్వీనర్ గంటి చంద్రుడు, న్యాయవాది రామారావు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దమ్మి గారి కనకయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్పేట్ లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**బాలాపూర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బడంగ్పేట్ పాత గ్రామ పంచాయతీ ఆవరణలో కేక్ కట్ చేసి మొక్కలు నాటి ఘనంగా నిర్వహిచి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధించి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచి సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకున్న మహనీయుడు సీఎం కేసీఆర్ మాజీ సీఎం కేసీఆర్ అని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందాయని, కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి లక్షల ఎకరాలకు నీరు అందించి, రైతుబంధు, ఇచ్చి రైతులను ఆదుకున్నారని అన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతో నియోజకవర్గంలో పలు పరిశ్రమలు వచ్చాయని దానితో ఉద్యోగ అవకాశాలు ఏర్పడ్డాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, మాజీ కార్పొరేటర్లు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**ఘట్ కేసర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి. సోమవారం ప్రతాప సింగారం గ్రామంలో ఏర్పాటుచేసిన సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మద్దూరులో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





### కెసిఆర్ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ

**మద్దూర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** కొడంగల్ నియోజకవర్గం మద్దూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నేతలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి మాజీ సీఎం కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు, 14 ఏళ్ల పోరాటంలో చావుకు దగ్గరికి వెళ్లి తెలంగాణను సాధించిన, తెలంగాణ తొలి రాష్ట్ర ముఖ్య మంత్రిగా పదేండ్లు రాష్ట్రాన్ని పరిపాలించి భారతదేశంలో పేరుగాంచిన తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు దక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు, రైతులకు ,ఉద్యోగులకు, మహిళలకు ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా రైతులను, ఇటు ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. మళ్లీ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సీఎంగా రావాలని ప్రజలే కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వంచర్ల గోపాల్, సీనియర్ నాయకులు ఎండి సలీం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, నెల్లి రాములు, శేఖర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బార్ల జగదీశ్వర్, టౌన్ ప్రెసిడెంట్ మహేందర్, నరసింహ, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలందరూ కుల గణనలో పాల్గొని వివరాలు అందించాలి

### మల్లాపూర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశవరం



**మల్లాపూర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** మల్లాపూర్ లో బీసీ కుల గణన సర్వేను మున్సిపల్ అధికారులు నిర్వహిస్తున్నారు. సోమవారం మల్లాపూర్ అన్నపూర్ణ కాలనీలో నిర్వహించిన సర్వేలో మల్లాపూర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశవరం ఆంజనేయులు పాల్గొని వివరాల అందించారు. ఈ సందర్భంగా కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఈనెల 16 నుంచి 22 వరకు అవకాశం కల్పించిందని దానిని బీసీ లందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కుల గణనలో పాల్గొని వారు ప్రభుత్వం అవకాశం కల్పించిన 040-21111111 టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ కు మిస్ కాల్ ఇస్తే అధికారులు వచ్చి కుల గణన చేస్తారని పేర్కొన్నారు. బీసీల లెక్కలు తేలితేనే రాజకీయ అవకాశాలు వస్తాయని అన్నారు. పార్టీలకతీతంగా బీసీలు కుల గణనలలో పాల్గొని బీసీలు తమ శాతాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి రీ సర్వేకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, అయితే, పరీక్షలు ఉన్నందున వచ్చే నెల 2 వరకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిసి గణన రీ సర్వే పూర్తయ్యాక స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, బీసీ కుల గణన అనంతరం చట్టబద్ధత కల్పించాలని ఆయన ఆయన కోరారు.

# కెసిఆర్ పేరుతో మొక్కలు నాటిన రెడ్యానాయక్



**ఘట్ కేసర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** కెసిఆర్ పేరిట మొక్కలు నాటిన రెడ్యానాయక్. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో ఆల్ ఇండియా బంజారా సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు, పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ననావత్ రెడ్యా నాయక్, కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన పేరు మీద పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చెట్టు ఇంతింతై పెద్దయ్ మానవాళికి పండ్లను అందించాలనే ఆ పండును తిన్న ప్రతి ఒక్కరూ కెసిఆర్ గుర్తుంచుకోవాలని ఆయన పేరుతో ఈ మొక్కను నాటనని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చెక్కు చెదరకుండా సైనికుల బిఆర్ఎస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా మేము సైతం అని ముందున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, నాయకులు మర్రి కాశయ్య కురుమ, అబ్బవతి నరసింహ, బైరా ఐలయ్య, ఆకిటి బాల్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మోటుపల్లి శ్రీనివాస్, అయోధ్య, లక్ష్మణ్ నాయక్, తుకారం, మహమ్మద్ నోషాబ్, రాట్లవత్తు సంతోష్, చంచల సురేష్ ముదిరాజ్, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పట్ల కఠినంగా వ్యవహరించాలి

### జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**వేములవాడ, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** గంజాయి కేసుల్లో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచుతూ గంజాయి కిట్లతో తనిఖీలు చేయాలి వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్. జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష జరిపి కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నేరం జరిగిన ఘటనా స్థలపరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ,కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు తీసుకోవలసిన చర్య పై అధికారులకు సూచనలు చేసిన ఎస్పి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక త్రవ్వకలు, రవాణా చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్సై ఐ లు మారుతి, అశోక్, ప్రశాంత్ రెడ్డి,పృథ్వీందర్ గౌడ్, ప్రేమనందం, ఐటి కోర్ ఎస్సై కిరణ్, డిసిర్బీ ఎస్సై జ్యోతి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నోజిగూడలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ఘట్ కేసర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** అన్నోజిగూడలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ సంస్కృతి టౌన్ షిప్ బ్రిడ్జి వద్ద సోమవారం బిఆర్ఎస్ పోచారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి టపాసులు కాల్చి ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజును జరుపుకున్నారు. అనంతరం అన్నోజిగూడ లోని యాదాద్రి పార్క్ లో కెసిఆర్ పేరిట మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడని ఆయన కొనియాడారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి అరటి పండ్లు బ్రెడ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్, ఆల్ ఇండియా బంజారా సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ననావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, నాయకులు నర్రి కాశయ్య కురుమ, అబ్బవతి నరసింహ, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మోటుపల్లి శ్రీనివాస్, ఆకిటి బాల్ రెడ్డి, బైరా ఐలయ్య, బోయపల్లి సత్తిరెడ్డి, కొంతం యంరెడ్డి, జితేందర్ నాయక్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి,కొమ్ము ప్రశాంత్, అయోధ్య, లక్ష్మణ్ నాయ, చక్రపాణి, తుకారం, నల్లవెల్లి మురళి, రాట్లావత్ సంతోష్ నాయక్, లక్ష్మణ్ యాదవ్, రాఘవేందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, చంచల సురేష్ ముదిరాజ్, కొలగాని విగ్నేష్ గౌడ్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ సోమవారం జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కేక్ కట్ చేసి కార్మికులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

*అంబర్ పేట, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):*

# తురక గూడెంలో నీటి సమస్యకు పరిష్కారం

### మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**కూసుమంచి, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్న తురకగూడెం గ్రామ ప్రజల నీటి కష్టాలు మంత్రి పొంగులేటి చొరవతో తీరాయి. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలానికి కూతవేటు దూరంలో ఉన్న తురకగూడెం గ్రామంలో గత కొద్ది రోజులుగా తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకులు కన్నెబోయిన నరేష్ నేతృత్వంలో గ్రామస్తులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన మంత్రివెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాకు మోటార్లు అవసరమని గమనించిన అధికారులు, స్థానిక నాయకులు సహకారంతో మోటార్లు అప్పటికే ఉన్న బోరు పాయింట్లలో మోటార్లు అమర్చి తాగునీరు అందించారు. సకాలంలో స్పందించి గ్రామస్తుల తాగునీటి సమస్యను పరిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నూతన ఉపాధ్యాయులకు అభినందనలు

### కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.డి.షరీఫ్



**తాండూరు, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత కాంప్లెక్స్ పాఠశాలకు నూతనంగా ఐదు మంది ఉపాధ్యాయులను కేటాయించడం జరిగిందని, అందులో ముగ్గురు మహిళ ఉపాధ్యాయులు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.డి షరీఫ్ తెలిపారు. మహిళ ఉపాధ్యాయులు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించడంతో వారికి అభినందించి, ఘన స్వాగతం పలికారు. కేటాయించిన పాఠశాలలో అంకితభావంతో విధులు నిర్వహించి, అటు పాఠశాలకు, ఇటు కాంప్లెక్స్ పాఠశాలకు, మండలానికి మంచి పేరు తెస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు రవికుమార్ సుగంధి ఉన్నారు.

# ఈ నెల 21న నారాయణ పేటకు రేవంత్ రెడ్డి రాక

### భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాలో ఈనెల 21వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ వద్ద వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు ప్రారంభించడానికి వస్తున్న సందర్భంగా జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ అప్పక్ పల్లి గ్రామ శివారులో హెలిపాడ్ స్థలాన్ని, పబ్లిక్ మీటింగ్ సంబంధించిన స్థలాలను పరిశీలించారు. పోలీస్ అధికారులకు ఎలిప్యాడ్ స్థలం దగ్గర బ్యారికెట్స్ ఏర్పాటు, పబ్లిక్ మీటింగ్ వద్ద భద్రతా ఏర్పాట్లను, పార్కింగ్ స్థలాలను పరిశీలించి పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్, సిఐ శివ శంకర్, ఎస్ బి, సిఐ రామ్ లాల్, ఎస్ఐ లు రాముడు, వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన కోరం లక్ష్మి



**ఖమ్మం, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి ఆమె వెంట ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి మండల రాము బోళ్ల సూర్యం చిల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని బెల్గోవ్‌లోని బెల్గాం క్లబ్‌లో అన్నా సాహెబ్ పాటిల్ కుమారుడు శివం గౌడ వివాహం కోమల్‌తో జరిగిన సందర్భంగా శ్రీరామ సేన జాతీయ అధ్యక్షుడు ప్రమోద్ ముర్తలిక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు లయన్ డాక్టర్ కేవీ రమణారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనతో పాటు ఉదయ్ కుమార్, శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లింగం, రవి, జయ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు పేర్కొన్నారు.

–హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):

## మహనీయుల కలలు సాకారం చేసినప్పుడే రాష్ట్రం సుభిక్షం



**బాలాపూర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, 39 వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ మదారి సురేఖ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల విగ్రహ స్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో మహనీయుల సేవలను స్మరించుకోవడం, వారి స్ఫూర్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల ద్వారా, సమాజంలో సమానత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.


## మాజీ కౌన్సిలర్ లావణ్య దంపతులకు ఘన సన్మానం





**అమీన్ పూర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** అమీనుపూర్ మున్సిపాలిటీ 13 వార్డు పరిధిలోని మల్లారెడ్డి నగర్ కాలనీలో జరిగిన ఆత్మీయ సభలో అమీనుపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.శశిధర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ జి.లావణ్య దంపతులను మల్లారెడ్డి నగర్ కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కాటా శీనన్న నాయకత్వంలో అయిదు సంవత్సరాల తమ పదవీ కాలంలో 13 వార్డులో ముఖ్యంగా మల్లారెడ్డి నగర్ కాలనీలో ఎక్కువ పనులు పూర్తి చేసి తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. అన్ని రోడ్లను సి సి రోడ్లు వేయించడం, డ్రెయినేజీ లైన్స్, మంచి నీటి పైప్స్ వేయించడం, 15 లక్షల రూపాయల సొంత నిధులతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి కాలనీవాసుల అభిమానాన్ని పొందిన తాజా మాజీ కౌన్సిలర్ జి. లావణ్య దంపతులు ఎప్పటికీ గుర్తుంటారని కాలనీవాసులు అన్నారు. మీరు ఆశీర్వదిస్తే రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు సేవ చేయటానికి సంసిద్ధంగా వున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలని నాయకులు, కాలని ప్రజలు పాల్గొన్నారు.

## కుల గణనలో.. మున్నూరు కాపులను తక్కువ చేసి చూపారు



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణ సర్వే లో మున్నూరు కాపులను తక్కువ చేసి చూపటాన్ని నిరసిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ పిలుపుమేరకు అశ్వారావుపేట తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సూర్య ప్రకాష్ రావు, కార్యదర్శి కట్ట శ్రీను, మండల యూత్ అధ్యక్షులు చిక్కం గోపాలకృష్ణ, బండారు శ్రీనివాసరావు, పాశం రామారావు, కట్టా సుబ్బారావు, కొల్లు రమేష్ నాయుడు, ఉపేంద్ర, అయ్యప్ప, చిన్నంశెట్టి సుబ్బారావు, బండి సురేష్, సత్తిబాబు, కర్నాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం



**బెల్లంకొండ, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** పకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం లభిస్తుందని మండల మార్కెటింగ్ అంజలి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ ఆవరణలో పకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేస్తారు. పకృతి వ్యవసాయం ద్వారా మహిళలు పండించే ఆకుకూరలో కూరగాయలు కందిపప్పు మినపప్పు పెసలు మినుములు రాగులు ఆవాలు ఇతర వస్తువులు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది ధర్మ తేజశ్రీ ప్రవీణ హజరాబి, పద్మ, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ ఉల్లంఘిస్తే సస్పెన్షన్ తప్పదు

### టి యు డబ్ల్యూ జే 143 రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్కే దయాసాగర్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ సారథ్యంలో టి జెఎఫ్ ఉద్యమ సంఘంగా, తదనంతరం టి యు డబ్ల్యూ జే గా రూపాంతరం చెంది క్రమశిక్షణ గల సంఘంగా ముందుకు సాగుతున్న విషయం సభ్యులందరికీ తెలిసిందే. యూనియన్ కూకట్పల్లి కార్యవర్గం రద్దయిన నేపథ్యంలో నూతన కార్యవర్గం నియామక ప్రకటన తాజాగా రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ,ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ చేతులమీదుగా వెలువడింది. గత కమిటీ పనితీరు సరిగా లేనందున, ఇతర వ్యవహారాలను దృష్టిలో పెట్టుకొని పని చేసే బాధ్యులకు ఇక్కడ బాధ్యతలు అప్పగించాలని రాష్ట్ర కమిటీ గత కొంతకాలం క్రితమే నిర్ణయం తీసుకుంది. ఈ విషయం సభ్యులందరికీ తెలుసు. టీజేఎఫ్ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు అవకాశం ఇస్తే బాగుంటుందని రాష్ట్ర కమిటీ ఒక నిర్ణయానికి వచ్చిన నేపథ్యంలో కమిటీ ప్రకట కూకట్పల్లికి చెందిన యూనియన్ సీనియర్ నాయకులు రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్ళి వారికి బాధ్యతలు ఇప్పించడం జరిగింది. త్వరలో యూనియన్ మొదటి నుంచి పని చేస్తున్న క్రియాశీలక సభ్యులందరితో చర్చించి మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే ఇక్కడి సంఘంలో సభ్యులుగా ఉన్న ఒకరిద్దరు సభ్యులు రాష్ట్ర అధ్యక్షులను కలిసి తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేయడం జరిగింది. ఇలాంటి చర్యలు యూనియన్ నియమావళికి విరుద్ధంగా, క్రమశిక్షణ రహితంగా ఇష్టానుసారంగా అనని మాటలను అన్నట్లు ప్రచారం చేసి మానసిక ఆనందం పొందుతున్న వారిని ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని రాష్ట్ర కమిటీ తెలియజేస్తుంది. యూనియన్ అంతర్గత వ్యవహారాలను అంతర్గతంగా చర్చించుకోవాలి తప్ప బహిర్గత పర్చి క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా యూనియన్ నియమావళికి విరుద్ధంగా సోషల్ మీడియాలో సంఘ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తూ నూతన కమిటీ రద్దయినట్లు ప్రకటన చేయటం ఆక్షేపణీయం. యూనియన్ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండని వారు యూనియన్ లో స్థానం ఉండదనే విషయాన్ని తెలుసుకుంటే మంచిది.సంఘ నియమావళిని ఇదే రకంగా ఉల్లంఘించిన ఎడల వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని సభ్యత్వాన్ని రద్దు చేయడం జరుగుతుందననే విషయాన్ని వెల్లడిస్తూ, త్వరలోనే టీయూడబ్ల్యూజే సభ్యులుగా ఉన్న అందరం కలిసి పూర్తిస్థాయి కమిటీని నిర్మించుకుందామని తెలిపారు. ఈ ప్రకటన వెలువడిన తర్వాత సైతం ఎవరైనా సోషల్ మీడియా వేదిక ద్వారా తప్పుడు ప్రచారం చేస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు ఉంటాయనిరాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ కే దయా సాగర్ హెచ్చరించారు.

# విద్యార్థుల సామర్థ్యం పెంచేందుకే ప్రీ ఫైనల్ పరీక్షలు

### ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి



**తాండూరు, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** విద్యార్థులు చదువుకున్న విషయాలలో ఎంత ప్రావీణ్యం సాధించారనే విషయం ప్రీ ఫైనల్ పరీక్షల ద్వారా తెలుస్తుందని ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి వెల్లడించారు. ఈ సందర్భంగా బషీరాబాద్ మండల పరిధిలోని గొటిగా ఖుర్ద గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి మాట్లాడుతూ విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు సోమవారం నుండి వ్రాయించడం ప్రారంభమైందని తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 22వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ పరీక్షల ఫలితాల ద్వారా చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించడం జరుగుతుందని వివరించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వార్షిక పరీక్షలలో విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ పరీక్షలు రాయడం వలన విద్యార్థులకు వార్షిక పరీక్షలు రాయడం సులభతరం అవుతుందని వెల్లడించారు. విద్యార్థులలో పరీక్షల భయం తొలగిపోతుందని స్పష్టం చేశారు. ఈ పరీక్షలలో విద్యార్థులకు కఠిన ప్రశ్నలు ఉన్నాయని తెలిస్తే, కఠిన ప్రశ్నలకు సైతం జవాబులు రాసే విధంగా బోధించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# యావపూర్ లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**తూప్రాన్, జనవరి 17 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం యావపూర్ లో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బోలంపల్లి బాబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ షేరి నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో బర్త్ డే కేక్ కట్ చేశారు. కేసీఆర్ చిత్ర పటానికి పాలభిషేకం చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా రైతుల ముఖాల్లో ఆనందం వెల్లి విరిసేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సరిగా అమలు చేయక చతికిల పడిందని రుణమాఫీ, రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, షాది ముభరక్, లాంటివి అరకొర ఇస్తూ పబ్బం గడుపుతుందని ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర కావస్తున్న సరైన క్రమంలో ఏ పతకం అమలు కాకపోవడం విడ్డూరమని ఎద్దేవ చేశారు. గ్రామాల్లో పరిపాలన విధానం లేక గ్రామాలు వెలవెల బోతున్నాయని ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ ఓడిపోతున్నదన్న భయంతో నోటిఫికేషన్ విడుదల చేయడంలేదని ఒకవేల ఎన్నికలు నిర్వహిస్తే మట్టుకు ఎక్కడ కాంగ్రెస్ సర్పంచులు గెలిచే అవకాశాలు లేవన్నారు. జడ్పీటీసి, ఎంపీటీసీ, ఎన్నికల్లో ఇదే పరిస్థితి ఉందన్నారు. గ్రామాల్లోని ప్రజలు ఓటు వేసి తప్పుచేశామని బాధపడు తున్నారని ఈ సందర్భంగా వారన్నారు. ఇందులో మాజీ ఎంపీటీసీ. సంతోష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పిట్ల సింహం, సత్యం, మహంకాళి, నర్ర శ్రీను, తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

### మాజీ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి



**తాండూరు, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని మాజీ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి దగ్గర బషీరాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు రెడ్డి (నర్సిరెడ్డి) ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. ఒకరికి ఒకరు కేక్ పంచుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని, ఈ విషయం స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అనేక చేతకాని హామీలను ప్రకటించి ప్రజలకు మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత ఉంది కావున, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఉంటూ, సమిష్టిగా కృషిచేసి మండల పరిధిలోని ప్రతి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావుకు కానుకగా ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికలలో పోరాడటానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ అబ్దుల్ రజాక్, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, మాజీ సర్పంచ్ జయమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సునీల్ ప్రసాద్, పప్పు, నర్సింలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి సాయం అందజేత



**గోకవరం, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** కష్టాల్లో ఉన్న పేదలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అండగా నిలుస్తున్నారని, రామసేన సభ్యులు, గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర అన్నారు. గోకవరం డ్రైవర్స్ కాలనీకి చెందిన నాగేళ్ల మహేష్ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. ఇటీవలే పిఠాపురం తన బంధువుల ఇంటికి వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదం మృతి చెందాడు. ఈ విషయాన్ని కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చి, కుటుంబానికి సహాయం చేయాలని కోరగా, ఆయన అందుబాటులో లేనప్పటికీ తక్షణమే స్పందించి,50 కేలోల బియ్యం, ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. మృతుడు కుటుంబానికి అందజేయాలని రామసేన సభ్యులు, బీజేపీ నాయకులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు రామసేన సభ్యులు బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రామసేన ఉపాధ్యక్షులు, బీజేపీ దళిత నాయకుడు వరసాల ప్రసాద్ సోమవారం మృతుడు నాగేళ్ల మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. వారికి రెండు బస్తాలు 50 కిలోల బియ్యం, నగదు సాయం అందజేశారు.ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, ప్రగఢ ప్రభ, గౌడు మురళి, పాలరౌతు ప్రసాద్, మహిపాల పాండురాజు, నల్ల అప్పారావు, తుంగపల్లి సుబాజీ, మందపాటి సతీష్,ఆటో యూనియన్ సభ్యులు వెంకన్న, యోగి, వీరబాబు, పండు, రబ్బాని, రాజు, భీమరాజు, పార్వతి రావు, బీజేపీ దళిత యువత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించండి

### ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించే వారికే పట్టం కట్టండి: ఉదయ్ ప్రతాప్



**సింగరేణి, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** సింగరేణి మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఖమ్మం జిల్లా కన్వీనర్ ఉదయ ప్రతాప్, వైరా ఇంచార్జ్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్న పురుషోత్తం రెడ్డిని గెలిపించేందుకు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను కలిసి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ, ఖమ్మం, వరంగల్ మూడు జిల్లాల ఉపాధ్యాయుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని ఉపాధ్యాయులు అత్యధికమెజార్టీతో గెలిపించుకోవాలని ఉపాధ్యాయుల సమస్య గత కొంతకాలంగా అలానే ఉండిపోతుందని బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపుతో ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నారాయణ, సుజాత, పాన్ సింగ్, శ్రీకాంత్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సులువైన రీతిలో విద్యను బోధించాలి



**తాండూరు, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సులువైన రీతిలో విద్యను బోధించాలని పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు ఎం.డి.షరీఫ్ ఉపాధ్యాయులకు సూచించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు ఎండి షరీఫ్ ఆధ్వర్యంలో గొటిగా ఖుర్ద, నవలగా, మైల్వార్, బషీరాబాద్ జిల్లా పరిషత్ కాంప్లెక్స్ పాఠశాలల పరిధిలోని ఉపాధ్యాయులకు పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులు మౌలానా, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి బోధించిన పాఠ్యాంశాలను అనుసరించి చర్చించారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రామ్ మస్తా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యాపరంగా ప్రతి అంశాన్ని ఆన్లైన్ ప్రక్రియలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి రాములు, మండల నోడల్ అధికారి విజయ్ కుమార్ పర్యవేక్షించారు.

## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు



**దమ్మపేట, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు అశ్వరావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దమ్మపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, ముందుగా పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త సంతోష్ పిలుపుతో వృక్షర్చన కార్యక్రమంలో భాగంగా మూడు మొక్కలను నాటి పేషెంట్లకు బ్రెడ్డు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కెసిఆర్ పుట్టిన రోజును ప్రజలు పండుగల జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, సోయం వీర భద్రం, తుత నాగమణి,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు,దారా యుగంధర్, జలగం శ్రీనివాసరావు, రావుల శ్రీను, ఎర్రగడ్డ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి చదువుకు రాంరెడ్డి చేయూత



**మోత్కూరు, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన కురుమేటి శ్రీను కుమారుడు నవీన్ పారా మెడికల్ చదివేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న వ్యాపారవేత్త ఎగమాటి రాంరెడ్డి విద్యార్థి నవీన్ కు సోమవారం రూ.35 వేల ఆర్థిక సాయం అందజేశారు. కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని,తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఉన్నత చదువుల కోసం అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.చదువుకోవడానికి తాను పడుతున్న ఇబ్బందులను గుర్తించి తనకు అండగా నిలిచిన వ్యాపారవేత్త రాంరెడ్డికి విద్యార్థి నవీన్, అతని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపారవేత్త రాంరెడ్డి ఆధ్యాత్మిక, సామాజిక సేవతో పాటు పేద విద్యార్థుల చదువులకు తోడ్పాటు అందిస్తుంటడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## గొల్లగూడెంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**దమ్మపేట, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం పెద్ద గొల్లగూడెం పంచాయతీ చిన్న గొల్లగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కెసిఆర్) జన్మదిన వేడుకలు, మాజీ ఎంపీటీసీ జలగం శ్రీనివాసరావు, రావుల శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు, పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి, మొక్కలను నాటి ఒకరికొకరు మిఠాయిలను తినిపించుకున్నారు, ఈ కార్యక్రమంలో మచ్చల ముత్యాలు, మచ్చల శీను, మచ్చల వెంకటేశ్వరరావు, గుర్రం వెంకటరామయ్య, ఎం.రామకృష్ణ,కె.వినోద్, ఆర్.విశ్వనాథ్, కే.రాంబాబు, కే/మాలచుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

### మొక్కలు నాటిన రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత



**చిలుకానగర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** చిల్కానగర్ చౌరస్తాలో బాపు కెసిఆర్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల అందరితో కలిసి భారీ కేక్ కట్ చేసి బాణాసంచార కాల్చి, మొక్కలను నాటి, మిఠాయిలు పంచుకోవడం జరిగింది. కార్యక్రమానికి ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్, చిలుకానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ గీత మాట్లాడుతూ తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కేసిఆర్ కే/దక్కుతుందన్నారు. తెలంగాణకు మార్గదర్శి, జాతిపిత కేసీఆర్ అని ఆయన అభివర్ణించారు. తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాలు కేసిఆర్ ప్రభుత్వం హయాంలోనే లబ్ధి పొందాయన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవా సీఎంకు ఘనస్వాగతం పలికిన కోలా



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** శ్రీకాళ హస్తి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఘనంగా పూల బుకేతో స్వాగతం పలికారు. ఆయనకు కలంకారీ పట్టు వస్త్రంతో సత్కరించి, తీర్ధప్రసాదాలు ఇవ్వడం జరిగింది. నేటి నుంచి మూడు రోజుల పాటు తిరుపతి వేదికగా అంతర్జాతీయ దేవాలయాల సమ్మేళనముకు ఇచ్చేసిన ప్రమోద్ సావంత్ విమానాశ్రయంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలసి ఘనంగా సన్మానించి, ఆత్మీయ స్వాగతం పలికారు. తదుపరి తిరుమల దర్శనానికి బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సా.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, గిరిధర్ సాయి, చైతన్య రాయల్, పేట సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో కేసీఆర్ జన్మదిన వేడుకలు




**పెబ్బేరు, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** గత పది ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని పెబ్బేరు మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి అన్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా పెబ్బేర్ పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో బీఅర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ప్రాత ముఖ్య ఆరోగ్య కేంద్రంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహానేత కేసీఆర్ అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యే నుంచి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, తెలంగాణకు రెండుసార్లు సీఎంగా పని చేశారని తెలిపారు. టిఆర్ఎస్ ను స్థాపించి బంగారు తెలంగాణ దిశగా అడుగు వేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

### విగ్రహాల ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**తెల్లాపూర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి, శివాలయం దేవాలయాల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపనల కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం తెల్లాపూర్ లో నూతనంగా నిర్మించిన బీరప్ప, మల్లన్న స్వామి దేవాలయాల్లో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణం ఎంతో ఆవశ్యకమని అన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో దేవాలయాల నిర్మాణాలకు సొంత నిధులు విరాళంగా అందించామని తెలిపారు. దేవాలయాలతో పాటు మసీదులు, చర్చిలను సైతం నిర్మించామని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ దేవాలయాల నిర్మాణాలు సంపూర్ణ సహకార అందిస్తామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు సోమిరెడ్డి, ఉమేష్, రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చి రెడ్డి, మల్లారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, తాజా మాజీ కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా పీఠంపై అసత్య ప్రచారం తగదు

- గిట్టని వాళ్ళు కల్పించని కథ హిందూ
- సాంప్రదాయలను ప్రతి ఒక్కరు కాపాడాలి
- శితల మాత స్థపతి మురుగన్



**సంగారెడ్డి, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** ఇటీవల 14వ తేదీన రాత్రి సమయంలో విద్యా పీఠం వద్ద ఓ మహిళపై లైంగిక దాడి జరిగిందని వార్తలు రావడం బాధ కరమని విద్యాపీఠం సీతాల మాత స్థపతి మురగన్ సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు. జ్యోతిరు మస్తు విద్యాపీఠం ఈ లైం గిన ఘటనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఎవరో గిట్టని వారు అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని పత్రికలు తప్పుడు ప్రచారం చేయటం మానుకోవలని సూచించారు. దిన దిన అధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేందుతుందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల ప్రజలు విద్యాపీఠం కేంద్రం వచ్చి ఆధ్యాత్మిక భావన పొందు తున్నారని పేర్కొన్నారు. ప్రతి యేటా ఈ విద్యా పీఠం ఆధ్యాత్మిక శోభకు నిలయం మరిం దనితెలిపారు. తప్పుడు ప్రచారం చేపట్టిన వారిపై న్యాయస్థానంలో కేసు నమోదు చేయనున్నా మని పేర్కొన్నారు. పోలీసుల విచారణలో ఉండగానే జరుగని విషయం జరిగిందని తెలుపటం సరైయింది కాదన్నారు. బాధితులురాలు రోడ్డు పై కాగితాలు ఏరు కొని వేళ్ళు యువతి అని, అ సమయంలోగుర్తు తెలియని వ్యక్తి మాధవన్ తో గొడవ పడితే ఆమె 100 డయల్ చేసి పోలీసులకు పిర్యాదు చేయడం జరిగిందని. పోలీసుల విచారణలో విషయాలు బయటకు వస్తావని పేర్కొన్నారు. విద్యా పీఠంపై తప్పుడు కథనాలు రాసి భక్తుల మనోభావలు దెబ్బ తీయొద్దని పేర్కొన్నారు.

# డోర్నకల్ లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



### పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు విద్యాసాగర్

**డోర్నకల్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగంతో పోరాడి ప్రత్యేక తెలంగాణ సాధించిన మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు 71వ జన్మదిన వేడుకలను పట్టణ బి ఆర్ఎస్ అధ్యక్షుడు కత్తెరసాల విద్యాసాగర్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కేంద్రం లోని గాంధీ సెంటర్ లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆదేశాలతో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను మండలం బిఆర్ఎస్ పట్టణ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించామని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కేసీఆర్ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తూ రైతుబంధు పేరుతో భూమి ఉన్న ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రైతు బంధు అందిస్తూ ఆడపిల్లలకు మేనమామగా కళ్యాణ లక్ష్మి ఏర్పాటు చేసిన మహనీయుడు కేసీఆర్ అలాంటి నాయకుడు ఆయురు ఆరోగ్యాలతో ఉండాలని కోరుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని, వచ్చే శాసనసభ ఎన్నికల్లో మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని విద్యాసాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డిఎస్ బాలు నాయక్ సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి లాయర్ రమేష్, పోటు జనార్ధన్, యశోద జైన్, రామ్ భద్రం, మియా, మధు, ఇంజన్ కృష్ణయ్య, కాడెం బాబు, రేపాకుల కృష్ణ, గౌస్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీతంలో డిజిటల్ హ్యుమానిటీస్ పై శిక్షణ



**పటాన్‌చెరు, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లో 'డిజిటల్ హ్యుమానిటీస్'పై నాలుగు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఆంగ్లం, ఇతర భాషల విభాగం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, పాల్గొనేవారిని డిజిటల్ హ్యుమానిటీస్, శక్తివంతమైన రంగానికి పరిచయం చేయడం, విద్యావేత్తలు, పరిశోధకుల మధ్య బలమైన బోధనా పద్ధతి, సంభాషణను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన డిజిటల్ హ్యుమానిటీస్ లో సమకాలీన ధోరణులను అన్వేషించడానికి, వారి బోధన, పరిశోధన పద్ధతులను మెరుగుపరచడానికి అవసరమైన సాధనాలు, పద్ధతులతో వారిని సన్నద్ధం చేయడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ విభాగంలోపలు అంతర్దృష్టులు, నైపుణ్యాన్ని పంచుకునేలా విభిన్న వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని, గీతం అధ్యాపకులకు మార్గదర్శనం చేశారు. ప్రారంభ కార్యక్రమంలో పూణేలోని ఫ్లేమ్ విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ మాయా కీలక ప్రసంగం చేశారు. 'భారతదేశంలో కొత్త చరిత్రను గుర్తించడం: డిజిటల్ ఆర్కైవ్స్, పబ్లిక్ హిస్టరీ'పై లోతైన అవగాహనను కల్పించడమే గాక, భారతదేశంలో డిజిటల్ హ్యుమానిటీస్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. నిశాంత్ షాను ఉటంకిస్తూ, 'దేశంలో డిజిటల్ ఆధునికత విస్తృతంగా వైవిధ్య భరితంగా, అసమానంగా వస్తున్న నేపథ్యంలో జీవన పరిస్థితులు, శ్రమ, భాష ఎలా వేగంగా మారుతున్నాయో ప్రశ్నించడానికి, వాటి మ్యాప్ చేయడానికి డిజిటల్ హ్యుమానిటీస్ ను ఒక అవకాశంగా చూడాలని ఆమె పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలను చర్చించడంలో, దాని చుట్టూ ఉన్న చర్చను తిరిగి మానవీకరించడంలో డిజిటల్ హ్యుమానిటీస్ ద్వంద్వ పనితీరును ప్రొఫెసర్ మాయ వివరించారు. మానవీయ శాస్త్రాలు, డిజిటల్, డేటా యొక్క భావనలు, ఈ రంగంలో డిజిటల్ ఆర్కైవ్ ల కీలక పాత్రను చర్చించారు. డిజిటల్ సాధనాల లభ్యతను నొక్కి చెబుతూ అవి డిజిటల్ ఆర్కైవ్ ల సృష్టిని ఎలా సులభతరం చేస్తాయో పరిశోధకులు, విద్యావేత్తలను ఎలా శక్తివంతం చేస్తామో డాక్టర్ మాయ వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంగ్ల విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ డాక్టర్ డీ.ఆర్.పీ. చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సదస్యులను స్వాగతించి, అతిథికి మొక్కను బహుకరించారు. గీతం మూడు ప్రాంగణాల నుంచి వచ్చినఅధ్యాపకులంతా ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఆంగ్లం, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఈ కార్యక్రమ భావన, లక్ష్యాలను వివరించారు. మరో మూడు రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలోని ఆసియా ఆర్ట్ ఆర్కైవ్ నుంచి డాక్టర్ నూపూర్ దేశాయ్ 'డిజిటల్ ఆర్కైవింగ్ పై, గీతం అధ్యాపకులు డాక్టర్ సయంతన్, డాక్టర్ జోంధలే రాహుల్ హిరామాన్ లు 'క్రిటికల్ డిజిటల్ హ్యుమానిటీస్ పై, ఐఐటీ ఇండోర్ ప్రొఫెసర్ నిర్మలా మీనన్ 'బోధన, పద్ధతి' గురించి చర్చించనున్నారు.



మోత్కూర్ మున్సిపాలిటీ లో జూడోకాన్ కరాటే శిక్షణ పొందే విద్యార్థులకు ఉపయో గపడే వస్తువులకు ఆర్థిక సాయంగా మోత్కూర్ ఎస్ఐ డి.నాగరాజు రూ.5 వేలు సోమవారం కరాటే మాస్టర్ అన్నెపు వెంకన్నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చాపల అంజయ్య, జంపాల జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

*–మోత్కూరు, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):*

## ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



**మోత్కూరు, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** నల్లగొండ,ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము ఆధ్వర్యంలో సోమవారం మోత్కూరు మున్సిపాలిటీలో ఉపాధ్యాయ ఓటర్లను కలిసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి ఓటు వెయ్యాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సజ్జనం మనోహర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఏశబోయిన రమణ,ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి అన్నెపు సత్యనారాయణ, బిసు మధు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ మౌర్య ను అభినందించిన చంద్రబాబు

### తిరుపతిని సుందరంగా తీర్చిదిద్దడం అభినందనీయం



**తిరుపతి, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్యను ఎక్స్ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ అభినందించారు. నగరంలోని స్కావెంజర్స్ కాలనీలో అపరిశుభ్ర పరిస్థితులను చూసి చలించిపోయిన కమిషనర్ మౌర్య చొరవ తీసుకుని కాలనీని రంగులతో, గోడలపై చిత్రకథలతో తీర్చిదిద్దారు. అలాగే వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేశారు. ఈ విషయాలను తెలుసుకున్న ఆమెను ముఖ్యమంత్రి, మంత్రి అభినందించారు. పరిసరాలకు కొత్త అందాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. స్మార్ట్ సిటీ–స్వచ్ఛ సర్వేక్షణ్ ద్వారా ఈ అద్భుతమైన మార్పు సాధ్యమైందని ముఖ్యమంత్రి తెలిపారు. తిరుపతి నగరాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నట్లు తెలిసింది.

## తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు జన్మదిన వేడుకలు



**గోకవరం, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** గోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ ప్రశాంత్ కుమార్ హాలోనెన్ (కన్నబాబు) జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గునిపే భరత్ అనుచరగణం పాల్గొని, కన్నబాబుచే కేక్ కట్ చేయించి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ కన్నబాబు పేద ప్రజల అభ్యున్నతికై రాజకీయాల్లోకి వచ్చారని, పేద ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నామని తెలిపారు. రాజకీయాలలో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, పేదలకు మరింత సేవ చేయాలని ఈ సందర్భంగా అన్నారు.

# ఈ నెల 20న ఛలో హైదరాబాద్

**సింగరేణి, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 20 తారీఖున హైదరాబాదులో జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ పేరుపల్లిలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వై.ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులోనే ప్రజలకు ఇచ్చిన అన్ని రకాల వాగ్దానాలను అమలు చేస్తానని ప్రగల్బాలు పలికిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలలు కావస్తున్న ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా సంపూర్ణంగా ఇంతవరకు అమలు చేయలేదని రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు ఎం ఎస్ పి గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. దీని మూలంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మిర్చి క్వింటాకు 25 వేల రూపాయల గిట్టుబాటు ధర కల్పించాలని అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని పోడు భూములన్నింటికీ పట్టాలి ఇవ్వాలని సీతారామ ప్రాజెక్ట్ సాగునీళ్లను ఏజెన్సీ ప్రాంత మండలాలకు అందించాలని కోరారు. రైతు భరోసా రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని పోడు భూములన్నిటికీ పట్టాలి ఇవ్వాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రైతాంగానికి ఎకరానికి 15 వేల రూపాయలు అందించాలని జ్యోతి పథకం ద్వారా మహిళలకు 12 వేల రూపాయలు ఆటో కార్మికులకు నెలకు 15 వేల రూపాయలు పెంచి ఇస్తానని చెప్పిన అన్ని రకాల పెన్షన్లను హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంగం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అలం చంద్రయ్య గురవయ్య లక్ష్మీనారాయణ రాంబాబు బాటయ్య చంటి రామ్మూర్తి నాగేశ్వరరావు కోటయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన మెటీరియల్ సప్లై కార్మికులు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** కూకట్పల్లి సర్కిల్ పరిధిలో అడ్డాల వద్ద ఇసుక బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేస్తున్న వారిపై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని నిర్వాహ కులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీని కలిసి వినతిపత్రం అందజేశారు. నిరుపేద వారమైన తాము గత కొంతకాలంగా అడ్డాల వద్ద ఇసుకను పోసుకొని బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేస్తూ జీవనోపాధి పొందుతున్నామని చెప్పారు. ఇసుకను బిల్డింగ్ మెటీరియల్ను ట్రాక్టర్ల ద్వారా చిన్నచిన్న ఇంటి నిర్మాణాలకు సప్లై చేస్తుండగా గత రెండు మూడు రోజులుగా ఎస్ఒటి పోలీసులు మా అడ్డాలపై దాడి చేసి ట్రాక్టర్లను పట్టుకొని కేసులు పెడుతున్నారని వాపోయారు. మా కుటుంబం బాలు ఈ వ్యాపారం పై ఆధారపడి ఉన్నాయని మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పేదిరిపాడ్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
### పదవ తరగతి విద్యార్థులు 10/10 సాధించాలి
### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం పేదిరిపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట సరుకులు కూరగాయలను పరిశీలించి శుచీ,శుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. విద్యా బోధన,భోజన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని భోజన నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా 8,9 మరియు పదవ తరగతి విద్యార్థులతో మమేకమై యాన్యువల్ పరీక్షలో ప్రతి ఒక్కరు 10/10 సాధించలని విద్యార్థులకు సూచించారు. వందకు వందశాతం సాధించినప్పుడే పాఠశాలకు, గురువులకు మరియు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మరియు పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు రికవరీ

### బాధితులకు అందజేసిన ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుల అయిదు ఫోన్లను సీఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి వాటిని రికవరీ చేసి సోమవారం బాధితులకు ఎస్ఐ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, దీనిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఎవరికైనా మొబైల్ఫోన్లు, ఇతర వస్తువులు దొరికితే వాటిని సమీప పోలీస్స్టేషన్లో అప్పగించాలని, అంతే కాని వాటిని తమ వద్ద ఉంచుకోవడం నేరమని తెలిపారు. ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు వారికి అందజేయడంతో ఎస్ఐ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రెడ్డి,సురేష్, బాధితులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ది చెరగని ముద్ర

### మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి



**బాలాపూర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు సమీపంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మొక్కలు నాటి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు భగవంతుడు నిండు నూరేళ్లు ప్రసాదించాలని మళ్లీ రాజ్యాధికారం లోకి రావాలని ప్రార్థించారు. 14 సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి 10 సంవత్సరాలు సుదీర్ఘ పరిపాలన ప్రజలకు అందించి తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలను అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దని అన్నారు. ఎవరు అవునన్నా కాదన్నా ఇది అక్షర సత్యం అని తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వం కేసీఆర్ ఫోటో చూస్తేనే ప్రభుత్వానికి భయమేస్తుందని అందుకే కేసిఆర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తీసివేస్తున్నారని, కానీ ఫ్లెక్సీలను చించి వేయవచ్చు కానీ ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరని, అది గుర్తుపెట్టుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేష్ గౌడ్, దీప్లాల్ చౌహాన్, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, విజయలక్ష్మి రామిడి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడలో.. ఇన్చార్జి టౌన్ ప్లానింగ్ రెండు రోజుల పాలన

- విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు
- కోట్లల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి



**దమ్మాయిగూడ ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న, అధికారులు అటువైపు కన్నెత్తి చూడని వైనం. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో రోజురోజుకు పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు పట్టించుకోని టౌన్ పాండింగ్ అధికారులని, పాలక మండలి లేకపోవడంతో విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలని స్థానికులు ఆరోపణ. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ నిర్మాణదారులు పట్టించుకోని స్థానిక అధికారులు. అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు, దమ్మాయిగూడ మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీదేవి దమ్మాయిగూడ మున్సిపాలిటీలో రెండు రోజులు మాత్రమే ఉంటుందని, సమయం అదునుగా చూసుకొని అక్రమ నిర్మాణాలు జోరుగా సాగిస్తున్న నిర్మాణదారులు. అక్రమ నిర్మాణాలపై అధికారుల పర్యవేక్షణ లోపంతో, రోజురోజుకు పెరిగిపోతున్న అక్రమ నిర్మాణాలు. మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలీనం చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల వెలుస్తుండడం అధికారుల నిర్లక్ష్యానికి సాక్ష్యం. ప్రభుత్వం ఒకవైపు అక్రమ నిర్మాణాలపై కొరడ జూలిపిస్తున్న దమ్మాయిగూడ మున్సిపాలిటీలో ఇస్తారాజ్యంగా ఇష్టం వచ్చినట్లు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, స్థానికులు వాపోతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో అనేక కాలనీలో అదనపు అంతస్తులు కోకోలలుగా నిర్మాణం అవుతున్నాయని స్థానికులు తెలిపారు. అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరారు.

## నేటి నుండి జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులు



**గోకవరం, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** కోరుకొండ ఐ ఐ సిడిఎస్ ప్రాజెక్టు కోరుకొండ పరిధిలో సీతానగరం మండలం గోకవరంలో మండలాలలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకు ప్రాజెక్టు సిడిపిఓ జై ఝాన్సీ రాణి మండల విద్యాధికారులచే సర్టిఫికెట్ స్కోర్స్ జ్ఞాన జ్యోతి కార్యక్రమమునకు సంబంధించిన శిక్షణ తరగతుల ఆ రోజులు నిర్వహించబడు తాయని అనే ఆమె తెలిపారు. ఫిబ్రవరి 18 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు కోరుకొండ గవర్నమెంట్ హై స్కూల్ నందు, సీతానగరం జడ్పీ హైస్కూల్ నందు గోకవరం గవర్నమెంట్ జడ్పీ హైస్కూల్ నందు నిర్వహించడం జరుగుతుందని సిడిపివో తెలిపారు.

## కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

### నేడు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**చంద్రగిరి, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** మండలంలోని శ్రీనివా సమంగారంలో వెలసిన శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోవాలు ఈనెల 18 నుంచి 26 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. తిరుమల తరహాలో నిర్వహించడానికి టీటీడీ సన్నద్ధమైంది. ఆలయంలో చలువ పందిళ్ళు, రంగువళ్ళికలు, ప్రత్యేకంగా ప్రసాద కౌంటర్లు, విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఆలయ వెనుక యాగశాల, కైంకర్యాలకు వేది కను ఏర్పాటు చేశారు. వాహన సేవలను తిల కించడానికి గ్యాలరీలు, పుష్ప ప్రదర్శనశాల, వాహనాల పార్కింగ్, సెల్ఫోన్ కౌంటర్, మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నారు. టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఆలయ ప్రత్యేకాధి కారి, చీఫ్ పీఆర్వో డాక్టర్ రవి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉత్సవాల సంద ర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతి రోజూ హరి కథలు, సంగీత, పాట కచేరీలు గోవింద నామ ప్రవచనాలు, భక్త భజనలు, ఇతర ఆధ్యాత్మిక కార్య క్రమాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల రోజుల్లో ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు టిటిడి అధికారులు తెలిపారు. శాస్త్రోక్తంగా శ్రీ కళ్యాణ వెంకన్న అంకురార్పణ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అంకురార్పణ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. సోమవారం సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు ఆలయ వేద పండితులు, రిత్వికులు, అర్చకులు పుణ్యాహవ చనం, మృత్సగ్రహణం, సేనాధి పతి ఉత్సవము, నిర్వహించి శాస్త్రోక్తంగా అంకు రార్పణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఉదయం ధ్వజారోహణంతో వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏద్దండి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కెసిఆర్ పేరు మీద ముస్తాబాద్ లోని శివకేశవుల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నాయకులు కేక్ కోసి అందరికి పంచిపెట్టారు. పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోమ్ లో పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి చేశారని కొనియాడారు. నిరంతర విద్యుత్తు,ఎత్తిపోతల పథకంతో రిజర్వాయర్లు చెరువులు కుంటలు నింపి సాగునీరు తాగునీరు రైతులకు ప్రజలకు అందించారని పేర్కొన్నారు.రైతుబంధు రైతు బీమా పెన్షన్లు వంటి పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు.దేవుని చల్లని చూపులు కెసిఆర్ పై ఎల్లవేళలా ఉండాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శరత్ రావు, నర్సయ్య, సర్వర్ పాషా,కొమ్ము బాలయ్య,విజయ రామారావు, మనోహర్, స్వామి,సంతోష్ రావు, జానాభాయ్, సావిత్రి, మంజుల. మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి చిరునామా కేసీఆర్



### పిఎంసి లో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**మేడిపల్లి, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకలలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నగర పరిధిలోని వివిధ డివిజన్లలో వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటడం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడం మొదలైన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన మహానేత కేసీఆర్ దీర్ఘాయుష్షువుతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాదవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, యాసరం శ్రీనివాస్, పింగళి జోగిరెడ్డి, శ్రీకాంత్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళలు, యువత, అనుబంధ సంఘాలు,పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెగా మ్యూజికల్ ఈవెంట్ సిజన్ 6 లో మిసెస్ విశ్వ సుందరి



**కాప్రా, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** హైదరాబాద్ మహానగరంలో ఏర్పాటు చేసిన మెగా మ్యూజికల్ ఈవెంట్ సిజన్ 6 లో డాక్టర్ గంగి మల్లేష్ పాట పాడి ప్రతిభ కనబరచి శ్రోతలను అలరించారని మిసెస్ విశ్వ సుందరి సృజన అన్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన మిసెస్ విశ్వ సుందరి సృజన చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే. సుధాకర్ రెడ్డి, గంగి మల్లేష్ మిస్టర్ తెలంగాణ 2025 మాజీ సర్పంచ్ - రాంపల్లి దయార, డీ రవీందర్ రెడ్డి, మెలోడీ సింగర్స్, సోలో సింగర్లు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు




**డోర్నకల్ ఫ్రిబవరి 17 (నిఘా న్యూస్)**
డోర్నకల్ స్థానిక సెయింట్ ఆగ్నేష్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు మాలోత్ రతన్ సింగ్ (10 .వ తరగతి) వాంకుడోత్ సింధు(7. వ తరగతి) జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో తమ సత్తాను చాటారు. మాలోత్ రతన్ సింగ్ 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంపులో, మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అలాగే సింధు 100 మీటర్ల పరుగు పందెం మరియు 600 మీటర్ల పరుగు పందెంలో, ప్రథమ స్థానాన్ని సాధించింది. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ హెలెన్ రాణి కరస్పాండెంట్ పసల ఆంథోని వారిని అభినందిస్తూ . ముఖ్యంగా వీరికి గైడ్ టీచరుగా సహకరించిన సురేందర్ ని అభినందించారు.అలాగే వీరు రాష్ట్ర స్థాయిలో కూడా విజయాన్ని సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

## సుబాబుల్ ధర తగ్గింపుపై చర్యలు తీసుకోండి

### -అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి



**ఖమ్మం ఫిబ్రవరి 17(నిఘా న్యూస్)**
సుబాబుల్,జామాయిల్ ధరను తగ్గించి రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ధర తగ్గింపుపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష రైతు సంఘాల నేతలు కోరారు.సోమవారం ఈ మేరకు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతి పత్రం సమర్పించారు.సుబాబుల్, జామాయిల్ కొనుగోలు చేస్తున్న మూడు కంపెనీలు సిండికేట్గా మారి ధర తగ్గిస్తున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఇష్టానుసారంగా ధర నిర్ణయించడంతో ఒక్కో రీతిలో కొనుగోలు చేస్తున్నారని ఇటీవల మూడు నుంచి 11 వందల రూపాయల వరకు టన్నుకు ధర తగ్గించారని తెలిపారు.ఇవే కంపెనీలు అధిక మొత్తం చెల్లించి దిగుమతి చేసుకుంటున్నాయని, అటవీ శాఖ నుంచి సైతం అధిక ధరకు కొనుగోలు చేస్తూ కేవలం రైతులను మాత్రమే దెబ్బతీస్తున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తగు పరిశీలన చేస్తామని కంపెనీలతో మాట్లాడి తగు న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నేతలు కొండపర్తి గోవిందరావు,పొన్నం వెంకటేశ్వరరావు,దొండపాటి రమేష్,అడపా రామ కోటయ్య,వట్టికొండ శ్రీనివాస్,నల్లమోతు శ్రీనివాస్,వేములపల్లి సుధీర్,ఏలూరి నాగేశ్వరరావు,చుంచు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సరైన పత్రాలు లేని ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

### పెబ్బేరు ఎంవీఐ వాసుదేవరావ్



**పెబ్బేరు ఫిబ్రవరి17 (నిఘా న్యూస్)**
పెబ్బేరు మండలంలోని శాఖాపూర్ ఇసుక రీచ్ నుంచి వనపర్తి వెళుతున్న మూడు ట్రాక్టర్లను పెబ్బేరు ఎంవీఐ వాసుదేవరావ్ పట్టుకున్నారు. సోమవారం సాధారణ తనిఖీల్లో భాగంగా లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు లేని ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎంవీఐ వాసదేవరావు మాట్లాడుతూ అగ్రికల్చర్ కు వినియోగించాల్సిన ట్రాక్టర్లను కమర్షియల్ గా వాడుతున్నారని, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేనివి, డ్రైవింగ్ లైసెన్స్ లేనివి, పర్మిట్ లేనివి, ఇన్సూరెన్స్ లేకుండా వెహికిల్స్ నడుపుతున్నారని అట్టి వాహనాలను పట్టుకున్నట్లు తెలిపారు. అందులో 4 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఆయన చెప్పారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**మోత్కూరు ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్)**
తెలంగాణ ఉద్యమ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం మోత్కూర్ లో మూడు మొక్కలను నాటి అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసిఅంబేద్కర్ చౌరస్తా నుండి రామలింగేశ్వర స్వామి గుడి కి బైక్ ర్యాలీగా బయలుదేరి రామలింగేశ్వర స్వామి గుడిలో కేసీఆర్ 100 ఏళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పూజలు చేశారు.బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రామలింగేశ్వర దేవాలయంలో అన్నదానం కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమంలో మోత్కూర్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్,జంగ శ్రీను,మాజీ మార్కెట్ చైర్మన్ లు కొనతం యాకూబ్ రెడ్డి, తీపి రెడ్డి మేఘా రెడ్డి,చిప్పలపల్లి మహేందర్ నాథ్,మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహ రెడ్డి, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,కొండ సోమ్మలు,గజ్జి మల్లేష్ ,సత్యం గౌడ్,మర్రి అనిల్ కుమార్,దాసరి తిరుమలేష్, మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య,మహిళా నాయకులు శైలజ, బుష్పాక లక్ష్మి,మెట్టు జానమ్మ,ఇంద్రజ్యోతి,గనగాని రాజేష్,సామ పద్మా రెడ్డి,కూరెళ్ల పరమేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ గౌతం



**మేడ్చల్ ఫిబ్రవరి 18(నిఘా న్యూస్)**
మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు కిష్టాపూర్ లో ఉన్న బాలికల గురుకుల పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ అనుకున్నవిధంగా అనుకూలంగా పరిస్థితులు లేకున్నప్పటికి చదువును నిర్లక్ష్యం చేయకుండా, మీరు ఏర్పరచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యార్థినులకు చెప్పారు. ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది మొదటి మెట్టు అని, పరిస్థితులు ఎలా ఉన్నప్పటికి కష్టపడి చదువుకోవాలని, చదువే మంచి భవిష్యత్తును అందిస్తుందని పదవ తరగతి విద్యార్థినులకు సూచించారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని కలెక్టర్ గౌతం విద్యార్థులకు తెలిపారు.భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు విద్యకై అవసరమైన సలహాలను కలెక్టరు విద్యార్థులకు వివరించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. సిలబస్ పూరైందా అని, రివిజన్ ఎలా జరుగు తుందని, స్కూల్లో వసతులు ఏలా ఉన్నాయని, భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనశాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టరు ప్రిన్సిపల్ కు సూచించారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకొని,మెను చార్టును పరిశీలించారు. మెనులో ఏమి వండారని అడిగి, వంటలను పరిశీలించారు. స్కూల్ ప్రిన్సిపల్ లలిత, జోనల్ ఆఫిసర్ రజిత స్కూలులో ఉన్న మేజర్, మైనర్ రిపేర్లకు నిధులు కావాలని కలెక్టరు దృష్టికి తీసుకురాగా, కలెక్టరు పరిశీలించి కొత్త డ్రైనేజీ పైప్ లైన్, కూలిపోయిన ప్రహారీ గోడ నిర్మాణం, వసతి గృహం, స్కూలులోని ఫ్యాన్లు, లైట్లు, వైరింగ్ వంటి ఎలక్ట్రిసిటి మరమ్మత్తులు, టాయిలెట్లరిపేర్లు, దోమల నివార ణకు మెష్, ఫ్లోరింగ్ వంటి పనులకు అయ్యే ఖర్చుల అంచానాల ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను పెంచాలని కలెక్టరు సూచించారు. మేడ్చల్ తహసీల్దార్ శైలజ, ఉపాధ్యాయులు, అధికారులు, పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ కౌన్సిలింగ్



**నారాయణపేట ఫిబ్రవరి 17 ( నిఘా న్యూస్)**
పదవ తరగతి వార్షిక పరీక్షలలో వంద శాతం ఉత్తిరిణిత సాధించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సింగారంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ హాస్టల్ విద్యార్థులకు ప్రేరణ తరగతుల నిర్వహణలో భాగంగా నిర్వహించిన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షలలో 100శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు వసతి గృహాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. సబ్జెక్టులపై పట్టు సాధించడానికి కష్టపడి చదవాలన్నారు. ప్రతిరోజు సబ్జెక్టులపై ఉపాధ్యాయులతో అవగాహన పెంచుకొని చదవాలన్నారు. హార్డ్ వర్క్ చేస్తేనే ఏదైనా సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. పరీక్షలకు 15 రోజుల ముందు అన్ని సబ్జెక్టులు ప్రిపేర్ కావాలన్నారు. అనంతరం ఆల్ ఇన్ వన్ క్వస్షన్ బ్యాంక్ లను, బి. సి. వెల్ఫేర్ మంత్రి ఇన్స్పిరేషన్ లెటర్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ కలీం, డి ఆర్ డి ఓ మొగులప్ప,డి. పి. ఆర్. ఓ. రషీద్,ఉపాధ్యాయ లు, స్వామి, సంగీత, నారాయణరెడ్డి, మధు, మహేష్, మధుసూదన్ రావు, వాసంత్రావు, కనకప్ప, శ్రీలక్ష్మి, రోజమని, శివప్రసాద్,వార్డెన్లు, మాసూద్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## లాంగ్వేజ్ ఎఫిషియెంట్ ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపికలు

### ఈనెల21న మాతృభాషా దినోత్సవం సందర్భంగా అందజేత



**హైదరాబాద్ ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్)**
ప్రపంచ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా తెలంగాణ సిటిజెన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21న అబిడ్స్ మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలోని సెమినార్ హాల్లో అందజేయనున్న లాంగ్వేజ్ ప్రొఫెన్సీ లాంగ్వేజ్ లాంగ్వేజ్ ప్రొఫెషన్ ఎక్స్ లెన్సీ అవార్డు-25కు హెచ్ఓడి డిపార్ట్మెంట్ ఆఫ్ హిందీ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ హిందీ ప్రొ.డా.రేఖా రాణి, ఓయూ తెలుగు విభాగం సీనియర్ ప్రొ.కమలాకర్ శర్మ, హెచ్.సీ.యూ సంస్కృత విభాగం అధినేత ప్రొ.అంబా కులకర్ణి, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ సీనియర్ ప్రొ.హెచ్ఓడి అబుల్ కలాం లను ఎంపిక చేసినట్టు టీసీసీ అధ్యక్షులు డా.రాజనారాయణ ముదిరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొ.పురుషోత్తం, మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చైర్మన్ కె.కృష్ణారావు, హెచ్ఓడి మానిటీస్ అండ్ సైన్స్ డిపార్ట్మెంట్ ప్రొ.డా.అనురాధ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.డా.ప్రభు, జి.బోనకప్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

# సాకేత్ భూ సత్వలో మొక్కలు నాటిన సంతోష్ రావు, మల్లారెడ్డి



**మేడ్చల్ ఫిబ్రవరి 17(నిఘా న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌడవెల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ సంతోష్ రావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని మున్సిపాలిటీ పరిధిలోని సాకేత్ భూ సత్వలో మొక్కలు నాటారు. అనంతరం మల్లన్న కల్యాణోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనాథ బాలల కృషి హోమ్ ఆశ్రమంలో కెసిఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని చిన్నపిల్లలతో కలిసి కేక్ ను కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు స్వయంగా వడ్డించి వాళ్లతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన మహానుభావుడని, ఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పద్మ జగన్ రెడ్డి, జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, మేడ్చల్ మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, సీనియర్ నాయకులు మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, హారత్ రెడ్డి, రాజు, రాజ్ కుమార్, శంకర్ ముదిరాజ్, యూనిస్ పాషా, సద్ది సురేష్ రెడ్డి, కుతాడి నరేందర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన మహారాష్ట్ర యువకుడు



**మనోహరాబాద్ ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్)**
బతుకుదెరువు నిమిత్తం మహారాష్ట్ర నుండి మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ఒక కంపెనీలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న త్రీ కప్ప తానాజీ.. ఇదిలా ఉండగా ముప్పిరెడ్డిపల్లి సమీపంలోని పాలిమర్ కంపెనీలో వెల్డింగ్ వర్క్ చేస్తూ మా తమ్ముడు తానాజీ జీవనం జీవనం కొనసాగిస్తున్నాడని అయితే ఈనెల 9న బయటకి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు, గమనించిన ఇంటి యజమాని మీ తమ్ముడు ఇంట్లో కనబడడం లేదని మాకు సమాచారం ఇవ్వగా మేము సోమవారం అక్కడికి వెళ్లి చూడగా మా తమ్ముడు %శ్రీ% కనిపించలేదు. తక్షణమే మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో తమ్ముడు తప్పిపోయాడని ఫిర్యాదు చేశారు. పోలీసులు దరఖాస్తును స్వీకరించి మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

## ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన మాజీ సర్పంచ్ కు సాయం

### - సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్




**తాండూరు ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్)**
బషీరాబాద్ మండల పరిధిలోని కాసింపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటయ్య ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాజీ సర్పంచ్ వెంకటయ్య కు ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించారు, అదేవిధంగా వారికి మెరుగైన వైద్యం అందించడానికి వారి కుటుంబ సభ్యులకు రూ..10వేలు ఆర్థిక సహాయం చేశారు. దీంతో కుటుంబ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలు



**పీర్జాదిగూడ ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్)**
భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ ఆఫీస్ వద్ద మాజీ మేయర్ జాక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో, 25వ డివిజన్ పార్టీ కార్యాలయం, 3వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు డివిజన్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ నాయకులు శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు డివిజన్ అధ్యక్షకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా మల్క కొమురయ్యను గెలిపించండి



**రామడుగు ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్)**
బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులైన చిన్నమైల్ అంజిరెడ్డి, ములక కొమురయ్యల విజయానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని శక్తి కేంద్ర ఇన్చార్జి కట్ట రవీందర్ పిలుపునిచ్చారు. రామడుగు మండలం రంగాసాయిపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల కోసం బూత్ ఇన్చార్జులతో సమావేశాన్ని నిర్వహించి, బిజెపి అభ్యర్థులైన చిన్న మైల్ అంజిరెడ్డి, మల్క కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునిగంటి శ్రీనివాస్ చారి, మండల శేఖర్, లింగంపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.



## శ్రీశైలానికి శివ స్వాముల పాదయాత్ర

**మద్దూర్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** మండలంలోని నాగంపల్లికి చెందిన శివ స్వాములు శ్రీశైలం కు సోమవారం రోజు పాదయాత్రతో బయలుదేరి వెళ్ళారు.ఈ సందర్భంగా కుటుంభ సభ్యులు వారిని మంగళ హారతులతో సాగనంపారు. 41 రోజులు కఠోర నియమాలతో సన్నిదానంలో ఉపవాస దీక్షలో స్వామి వారిని కొలుస్తూ భజనలు చేసి ఈ నెల 26 న మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పాద యాత్రతో అక్కడికి చేరుకొని మాల వితరణ చేస్తున్నట్టు వారు తెలిపారు. పాద యాత్రలో గురుస్వాములు జె.రాములు, డి.లాలప్ప, ఎస్.లాలప్ప, ఎం.వెంకటప్ప, జె.అంజప్ప, జి.శేఖర్ ఇతర స్వాములు ఎన్.కనకప్ప, లాలప్ప, ఎన్.మహిపాల్, డి.మొగులప్ప,ఎల్లప్ప, నర్సిములు, రాజు స్వాములు తదితరులు ఉన్నారు.

## ఘనంగా రామకృష్ణ పరమ హంస జయంతి వేడుకలు



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ రామక్రిష్ణ విద్యాలయంలో శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు, పాఠశాల అన్యువల్ డే వేడుక అంబరాన్ని అంటేలా జరిపారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ కరికే ప్రసాద్ బాబు, మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ పరమహంస సూచించిన మార్గంలో పాఠశాల ప్రారంభించి అత్యున్నత విద్య అందిస్తు, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని అన్నారు. అలాగే కరికే ఊర్మిళ మాట్లాడుతూ గత 24సంవత్సరాలలో పాఠశాల సాధించిన విజయాలు వార్షిక నివేదికను వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ నిమ్మ రాంరెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులు పరమహంస మార్గంలో పయనించి విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను, విచ్చేసిన ప్రముఖులను అకర్శించాయని తెలిపారు. ఉపాధ్యాయులు గుగ్గిళ్ల కరుణాకర్ రెడ్డి, వేములవాడ భాస్కర్, శ్రీనివాస్,ఎలికట్టే నర్సింహులు, వేములవాడ శివ, వడ్డేపల్లి మోనాలిసా, బొమ్మేన మయూరి, ఇజ్జగిరి మంజుల, అలుబోజు గీత,ముద్రకోలా జ్యోతి, గొడుగు శారదా, గర్నెపల్లి సుధారాణి, కంటెం స్పందన, పాతకోటి నికిత, నీల శైలజ, బత్తిని అనూష, ఏళ్ళ స్వప్న, జరీనా పాల్గొన్నారు.

## శ్రీనివాస హైట్స్‌లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముగ్గురి అరెస్టు



**ఉప్పల్, ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముగ్గురు విద్యార్థులను ఉప్పల్ ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ పోలీస్ అధికారుల కథనం ప్రకారం ఉప్పల్ ఎక్సైజ్ పరిధి చిలుకానగర్ శ్రీ నివాస్ హైట్స్ లో ఏపి కి చెందిన జగదీశ్ రెడ్డి , అక్బర్ హుస్సేన్ , అజయ్ కుమార్ అనే ముగ్గురు విద్యార్థులు నివాసం ఉంటున్నారు.కాగా వ్యసనాలకు అలవాటు పడిన సదరు ముగ్గురు విద్యార్థులు గుట్టు చప్పుడు కాకుండా డ్రగ్స్ సరఫరా చేస్తున్నారన్న సమాచారంతో వారి ఇంటిపై రంగారెడ్డి ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు రైడ్ చేసి ఉప్పల్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు.వారి వద్ద 18 గ్రాముల మిథాక్సి మిథిలిన్ డైయాక్సీ ఆంఫిటమైన్ , 53 గ్రాముల ఓజీ క్రష్ డ్రగ్ కిలో రెండు వందల గ్రాముల ఎండు గంజాయి తోపాటు హర్యానా కు చెందిన మద్యం బాటిల్ , మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు ఉప్పల్ ఎక్సైజ్ సీఐ ఓంకార్ తెలిపారు.

# కీసర జాతరకు.. ముఖ్యమంత్రి మొండి చేయి..!





- నిధులు లేక నిలిచిపోయిన జాతర ఏర్పాట్లు
- నిధుల కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసాం
- ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురు చూస్తున్నాము : ఆలయ ఈవో

**కీసర, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** దేశంలోనే అతి పురాతనమైన తెలంగాణలోని కీసరగుట్ట దేవాలయం మహాశివరాత్రి జాతర ఉత్సవ ఏర్పాట్లు నిధులు లేక ఇబ్బంది పడుతున్న పాలకమండలి. వివరాల్లోకి వెళితే దేశంలోనే అతి పురాతన దేవాలయం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలు ప్రతి యేటా ప్రత్యేకంగా అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ దేవాలయం త్రేతా యుగంలో శ్రీరాముడు వనవాస కాలంలో తాను స్వయంగా ప్రతిష్ఠించిన శ్రీ రామలింగేశ్వర స్వామి అని, పురాతన శిలాఫలకాల ద్వారా తెలుస్తుంది. ఈ దేవాలయ ప్రాంగణంలో 101 జ్యోతిర్లింగాలు ఉంటాయని చరిత్ర చెబుతుంది. కీసరగుట్ట మహాశివరాత్రికి జరిగే జాతరకు దేశంలోని నలుమూలల నుండి భక్తజనం అశేషంగా వస్తారని, అలాంటి భక్తజనం కోసం అన్ని ఏర్పాట్లు చేయాలంటే నిధులు సరిపడ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు ప్రజలు కోరుతున్నారు. గతంలో జరిగిన జాతరలో సరిపడా నిధులు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని, ఇప్పుడున్నటువంటి ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు సరిపడా నిధులు కేటాయించి ఏర్పాట్లు చురుకుగా సాగేలా చూడాలని స్థానిక నాయాలు కోరారు. పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు కొంత మరమ్మత్తు చేయడం జరిగిందని, మరికొన్ని మిగిలి వున్నాయి మరమ్మత్తులు లేక కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు కోరారు. పాలకమండలి వివరణ కోరగా ప్రభుత్వంకు నిధుల కోసం అర్జీ పెట్టుకున్నామని అది రాగానే పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. కీసరగుట్ట ఈవో సుధాకర్ రెడ్డి వివరణ కోరగా ప్రభుత్వంకు నిధులు కేటాయించాలని విన్నవిం చామని, ప్రభుత్వం నిధులు త్వరగా ఇచ్చినట్లయితే పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలిపారు.

# ఇల్లందులో దోచుకున్నోడికి దోచుకున్నంత

- కబ్జాదారులకు పలహారం అవుతున్న ప్రభుత్వం భూములు
- సర్కార్ భూముల్లో మరో అక్రమ ప్రైవేటు పాఠశాల భవన నిర్మాణం

**ఇల్లందు, ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ 15వార్డులోని 609 సర్వే నెంబర్‌లో కోట్లు విలువచేసే సర్కార్ భూమిలో ఎలాంటి పర్మిషన్లు లేకుండా మరో ప్రవేట్ స్కూల్ భారీ నిర్మాణనికి పూనుకోగా. అందులో ఒకరు అధికార పార్టీ ముసుగులో కొనసాగుతున్న ఓ వ్యక్తి అన్ని తానై.అతని కను సన్నుల్లో నిర్మాణపనులు సాగిస్తున్నట్లు ఆదివాసి సంఘాలు ఆరోపిస్తున్నాయి,మండలం చుట్టూ విలువైన సర్కారు భూములు ఉండటంతో కబ్జాలకు గురవుతున్న విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్దాం అనుకుంటే.పన్నెండు అయితే తప్ప సర్కార్ కార్యాలయానికి రాని అధికారులు.సీసీ కెమెరాల పర్యవేక్షణలో వారు కలవాలనుకున్న వారికే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని. సామాన్యులు ఎవరైనా ఏదైనా సమస్యను అధికారికి విన్నవిద్దామనుకుంటే కార్యాలయ సిబ్బంది లోనికి పంపించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.ప్రజా సమస్యలనే పట్టించుకోని అధికారులు ఇక సర్కారు భూములపై ఎలా దృష్టి సారిస్తారు.ఎక్కి దిగితే కారు. ఏసీలకే పరిమితమవుతున్న అధికారులు అంటూ ఆగ్రహిస్తున్న సంఘాలు,ఫుట్ పాత్. నాలాలను ఆక్రమిస్తే నే జెసిబిలతో దర్శనమిచ్చే అధికారులు. కోట్లు విలువ చేసే సర్కారు భూములు కొల్లగొడుతున్న. అ భూములపై సర్వే లుండవు విచారణ ఉండదంటూ ప్రశ్నిస్తున్న సంఘాలు,రెవిన్యూ రికార్డుల ప్రకారం 609



సర్కారు భూమి అని తేల్చేస్తున్న. నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్న అధికారుల తీరు మారట్లేదు అంటున్నారు, సర్కారు భూములపై అధికారులు దృష్టి సారించకపోవడంతో అడిగేవారు ఆపేవారు లేరని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం. ఏవో కాయితాలు సృష్టిస్తూ అడ్డదారిలో రిజిస్ట్రేషన్లు చేయించుకొని ఏవో పత్రాలు పొంది నిర్మాణాలకు పూనుకున్నారనే వాదనలు అనేకం. సర్కారు భూములకు రక్షణ కల్పించకుండా అక్రమార్కులకు అండగా ఉంటూ. కబ్జాలపై కన్నెత్తి చూడని అధికారుల తీరుపై మండిపడ్డ సంఘాలు, 609 సర్వేనెంబర్ కబ్జాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు పేర్కొన్న సంఘాలు.

# విద్యా పీఠంపై అసత్య ప్రచారం తగదు

- గిట్టని వాళ్ళు కల్పించని కథ
- హిందూ సాంప్రదాయలను ప్రతి ఒక్కరు కాపాడాలి
- శితల మాత స్థపతి మురుగన్

**సంగారెడ్డి, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** ఇటీవల 14వ తేదీన రాత్రి సమయంలో విద్యా పీఠం వద్ద ఓ మహిళపై లైంగిక దాడి జరిగిందని వార్తలు రావడం బాధ కరమని విద్యాపీఠం సీతాల మాత స్థపతి మురగన్ సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు. జ్యోతిరు మస్తు విద్యాపీఠం ఈ లైంగిక ఘటనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఎవరో గిట్టని వారు అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని పత్రికలు తప్పుడు ప్రచారం చేయటం మానుకోవలని సూచించారు. దిన దిన అధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేందుతుందని పేర్కొన్నారు. ఇతర రాష్టాల ప్రజలు విద్యాపీఠం కేంద్రం వచ్చి ఆధ్యాత్మిక భావన పొందు తున్నారని పేర్కొన్నారు. ప్రతి యేటా ఈ విద్యా పీఠం ఆధ్యాత్మిక శోభకు నిలయం మరిందనితెలిపారు. తప్పడు ప్రచారం చేపట్టిన వారిపై న్యాయస్థానంలో కేసు నమోదు చేయనున్నా మని పేర్కొన్నారు. పోలీసుల విచారణలో ఉండగానే జరుగని విషయం జరిగిందని తెలుపటం



సరైయింది కాదన్నారు. బాధితులురాలు రోడ్డు పై కాగితాలు ఏరు కొని వేళ్ళు యువతి అని, అ సమయంలోగుర్తు తెలియని వ్యక్తి మాధవన్ తో గొడవ పడితే ఆమె 100 డయల్ చేసి పోలీసులకు పిర్యాదు చేయడం జరిగిందని. పోలీసుల విచారణలో విషయాలు బయటకు వస్తావని పేర్కొన్నారు. విద్యా పీఠంపై తప్పుడు కథనాలు రాసి భక్తుల మనోభావలు దెబ్బ తీయొద్దని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**అంబర్‌పేట, ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏ. సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ ముఖ్య అతిథిగా పాల్గొని కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గంగానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఆమె కేకును కట్ చేసి బిస్కెట్లను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ఆర్కే బాబు, రెడ్డిపాక రాము, లింగం గౌడ్, పాక ధర్మేందర్, ప్రవీణ్, అరవింద్, ధనలక్ష్మి, కాలేరు రాజు,బిక్షపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యను కర్రతో కొట్టి చంపిన భర్త



**తూప్రాన్, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధి పోతరాజుపల్లిలో గత మూడు నెలల క్రితం మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి బ్రతుకు తెరువు కోసం వచ్చి నివాసం ఉంటూ కూలి పనులు చేసుకునే జీవనం కొనసాగిస్తున్నారు. వీరిద్దరూ మద్యానికి అలవాటు పడి ఎవరి కూలి డబ్బులు వారే ఉంచుకుని మద్యం సేవించేవారని గత రెండు నెలల నుండి వీరి మధ్య విభేదాలు రావడం జరుగుతుందని స్థానికులు తెలిపారన్నారు. ఇది ఇలా ఉండగా ఆదివారం భార్యను భర్త మద్యానికి డబ్బులు కావాలని అడిగాడని అందుకు తన భార్యయైన శివకాళీ విభేదించడంతో కర్రతో తలపై కాలు చేతులపై కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు భర్త అశోక్ ఒప్పుకున్నాడని సీఐ. రంగ కృష్ణ తెలిపారు. కేసును దర్యాప్తు చేసి నమోదు చేశారు. ఇందులో ఎస్సై శివానందం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## హత్య కేసును ఛేదించిన మేడ్చల్ పోలీసులు

**24 గంటల వ్యవధిలో నిందితుల రిమాండ్**

**పోలీస్ సిబ్బందిని అభినందించిన డిసిపి కోటిరెడ్డి**

**మేడ్చల్, ఫిబ్రవరి 17(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం జాతీయ రహదారి మేడ్చల్ ఆర్టీసీ డిపో ముందు జరిగిన హత్యను కేవలం 24గంటల వ్యవధిలోని మేడ్చల్ పోలీసులు ఛేదించారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిపి కోటి రెడ్డి మాట్లాడుతూ చనిపోయిన వ్యక్తి ఉమేష్ పై గతంలో కామారెడ్డిలో 9కేసులు ఉండగా వాటిలో ఒక హత్య కేసు, దొంగతనాలకు సంబంధించి జైలుకు కూడా వెళ్లి రావడం జరిగింది అన్నారు. కొన్ని సంవత్సరాల కిందట మేడ్చల్ ప్రాంతంలోని ఆర్టీసీ కాలనీలో అద్దె కుంటూ జీవనం సాగించేవాడని తెలిపారు. నిత్యం తాగి వచ్చి కుటుంబ సభ్యులతో గొడవ పడడంతో విసుకు చెందిన తన సొంత తమ్ముడు రాకేష్ అతని స్నేహితులతో కలిసి హత్యకు పూనుకున్నట్లు తెలిపారు. ఆదివారం జరిగిన హత్యలో ఐదుగురు నిందితులను కండ్ల కోయలోని ఓ ఇంట్లో పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుల నుండి హత్యకు ఉపయోగించిన రెండు కత్తులను, మొబైల్ ఫోన్లను, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించడం జరుగుతుందన్నారు. ఈ కేసును గంటల వ్యవధిలోనే చేదించినందుకు మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కే. పురుషోత్తం,ఎసిపి శ్రీనివాస్ రెడ్డి,సిఐ సత్యనారాయణ, డిఐ సుధీర్ కృష్ణ, ఎస్సైలు మన్మద్ పాషా, అనిత, అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కేటీఆర్ అబద్ధపు ప్రచారాలు మానుకోండి

- కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారం
- కేకే మహేందర్ రెడ్డి మండిపాటు



**సిరిసిల్ల/ముస్తాబాద్ద, ఫిబ్రవరి 17 (నిఘా న్యూస్):** ఎస్సారెస్పీ వరద కాలువ ద్వారా ఎల్లంపల్లి, మిడ్ మానేరు ప్రాజెక్టు మల్లన్న సాగర్ కు నీటిని అందించి అక్కడి నుంచి సిరిసిల్ల నియోజకవర్గానికి సాగునీరు అందించడం జరుగుతుందని ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలోని కేకే కేకే మహేందర్ రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో స్పష్టం చేశారు. పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ అబద్ధపు పునాదుల మీద బీఆర్ఎస్ పార్టీ ఏర్పడ్డదని అదే అబద్దాలతో పబ్బం గడుపుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కాలేశ్వరం ప్రాజెక్టుకు బీటలు వారి,పగుళ్ళు ఏర్పడి నిరూపయోగంగా ఉంచగా చుక్క నీరులేని ఈ ప్రాజెక్టుతో మిడ్ మానేరులోకి ఎలా నీరు వస్తుందని ప్రశ్నించారు. లక్ష కోట్లతో నిర్మించి కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన కేటీఆర్, ఆ పార్టీ నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తూ గోదావరి జలాలు కాలేశ్వరం ద్వారా అందుతున్నాయని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని గజమెత్తారు, మల్లన్న సాగర్ తో ఎగువ మానేరులోకి ముస్తాబాద్ కు గోదావరి జలాలు వస్తున్నాయని ఇప్పుడు కేటీఆర్ ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. తొమ్మిది, పదోవ ప్యాకేజీలను పూర్తి చేయని కేటీఆర్ తన తప్పును కప్పిపుచ్చుకునేందుకే కాలేశ్వరం ద్వారా గోదావరి జలాలు వస్తున్నాయని గ్లోబల్ ప్రచారానికి తెరలేపారన్నారు. వారు చేసిన తప్పులకే అధికారాన్ని కోల్పోయేలా చేసి ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టిన విషయాన్ని మరచిపోయారని ఆరోపించారు. ఇక్కడి ప్రాంత రైతులకు సాగుకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సారెస్పీ వరద కాలువల ద్వారా మల్లన్న సాగర్‌తో ఎగువ మానేరు నింపి కాలువల ద్వారా గ్రామాలలోని చెరువులను,కుంటలను గోదావరి జలాలతో నింపుతున్నామని పేర్కొన్నారు. మంత్రిగా పనిచేసి సీనియర్ నాయకుడుగా చెప్పుకునే సిద్దిపేట శాసనసభ్యుడు హరీష్ రావు, నకిర్తి కనకవ్వ అనే రైతుకు రైతు భరోసా తక్కువగా పడ్డదని అబద్ధపు ప్రకటనలు చేసి అబాసు పాలయ్యారని విమర్శించారు. నిజా నిజాలు తెలుసుకోకుండా పత్రికలు, టీవీలలో కనబడడం కోసం అసత్య ప్రచారాలు చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నేతలు నాయకులు అసత్య ప్రచారాలను మానుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్ రావు,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com